
2వ పేజీలో...

## ఖమ్మంలో పోటీ చేయండి

**-పార్టీ బలోపేతం కోసమే ఈ నిర్ణయం**

**-తుమ్మలకు కాంగ్రెస్ అధిష్టానం సూచన**

ఖమ్మం, ప్రభాతవార్త

కాంగ్రెస్ అధిష్టానం పిలుపు మేరకు ఢిల్లీ వెళ్లిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం రాహుల్ గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 15, అక్టోబర్ 2023 16 పేజీలు

# కాంగ్రెస్‌లోనూ..

# కరివేపాకులమేనా?

## చిన్నబోతున్న శ్రీనివాసరెడ్డి అనుచరులు

కాంగ్రెస్ పార్టీలోనూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులకు కాలం కలిసిరావడం లేదు. హస్తం పార్టీలో అంతా తామే అన్నట్లుగా అభ్యర్థిత్వాల ఖరారు వరకూ వెళ్లిన నేతలకు ఢిల్లీ నుండి రోజుకో చేదు వార్త చెవిన పడుతూనే ఉంది. తీవ్ర చర్చోప చర్చల నడుమ చివరకు పాలేరు సీటును పొంగులేటి పొందినప్పటికీ ప్రధాన అనుచరులను పార్టీ పట్టించుకోకపోవడం ఆయనకు మింగుడుపడని వ్యవహారమే అయింది. ఇల్లందులో కోరం కనకయ్య మినహా మిగిలిన వారికి టిక్కెట్లు లభించే అవకాశాలు కనిపించకపోతుండటంతో పొంగులేటి శిబిరంలో తీవ్ర నైరాశ్యం కనిపిస్తోంది.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం





2 లో..

**టిక్కెట్ల కేటాయింపులో దక్కని ప్రాధాన్యత**

**సీనియర్‌ల ప్రతిపాదనలకే అధిష్టానం ఆమోదం**

**ఐదు నియోజకవర్గాల్లో నేతల ఆశలు గల్లంతు?**



## బతుకమ్మ.. బతుకమ్మ.. ఉయ్యాలో..

**పూల పండుగ ప్రారంభం**

**రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చిన మహిళలు**

**తొలిరోజు ఆకర్షణీయంగా నిలిచిన బతుకమ్మలు**



2వ పేజీలో...

ప్రభాతవార్త, ఖమ్మం

తెలంగాణ సంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పూలపండుగ ప్రారంభమైంది. తెలంగాణ అస్థిత్వం బతుకమ్మలోనే ఉంది. ప్రతి ఏటా శీతాకాలం తొలిరోజుల్లో బతుకమ్మ పండుగ వస్తుంది. ఆశ్వయుజ మాసం అమావాస్య రోజున ఎంగిలి పువ్వుతో ప్రారంభమయ్యే బతుకమ్మ సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ పండుగను తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర పండుగగా జరుపుకుంటారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా శనివారం బతుకమ్మ పండుగ వేడుకలు ఆనందోత్సాహాలతో మహిళలు జరుపుకున్నారు.



16లో..

## మావోయిస్టు కొరియర్, సానుభూతి పరుల అరెస్టు

-భారీగా ప్రేలుడు పదార్థాలు స్వాధీనం


2లో...

## ప్రభుత్వ విప్‌గా భద్రాద్రికి చేసిందేంటి ..?

**పదేండ్లుగా అధికారంలో ఉండి భద్రాచలాన్ని ఏం అభివృద్ధి చేశారు ?**

**అభివృద్ధి చేస్తామంటూ ప్రజలను మభ్యపెడుతున్నారు**

**రేగా వ్యాఖ్యలపై ధ్వజమెత్తిన భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

# కాంగ్రెస్‌లోనూ కరివేపాకులమేనా?

(మొదటి పేజీ తరువాయి..)

కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థుల ఎంపిక దాదాపుగా ఖరారైంది. నేడో రేపో అధికారిక ప్రకటన వెలువడబోతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి నాలుగు స్థానాలపై ఇప్పటికే పూర్తి క్లారిటీ వచ్చింది. ఖమ్మం నుండి తుమ్మల నాగేశ్వరరావు, పాలేరు నుండి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , మధిర నుండి మల్లు భట్టి విక్రమార్క, ఇల్లందు నుండి కోరం కనకయ్యలకు బెర్తులు ఖరారయ్యాయి. భద్రాచలం, కొత్తగూడెం నియోజకవర్గాల విషయంలో కమ్యూనిస్టులతో పొత్తుల రీత్యా అభ్యర్థుల ప్రకటన మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఓ వైపు పొత్తులు, మరోవైపు కాంగ్రెస్ సీనియర్ల ఒత్తిడి నేపథ్యంలో నూతన అభ్యర్థుల పేర్లు తెరపైకి వస్తుండటం ప్రధానంగా పొంగులేటి అనుచరులకు తీవ్ర నైరాశ్యానికి గురి చేస్తోంది.

ఖమ్మం నుండి మువ్వా విజయ్‌బాబు, వైరా నుండి విజయబాయి, సత్తుపల్లి నుండి సుధాకర్, పినపాక నుండి పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట నుండి ఆదినారాయణకు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్లు దక్కుతాయని అందరూ భావించినప్పటికీ అందుకు విరుద్ధంగా అధిష్టానం నుండి సంకేతాలు వస్తుండటం పొంగులేటి శిబిరాన్ని ఒకింత ఆందోళనకు గురి చేస్తోంది. తన సీటు విషయంలోనే పట్టుబట్టి ఎట్టకేలకు పాలేరును ఖరారు చేసుకున్న పొంగులేటి మిగిలిన అనుచరుల కోసం ఢిల్లీ వేదికగా ఇంకా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అయితే కమ్యూనిస్టులతో పొత్తులలో భాగంగా భద్రాచలం, కొత్తగూడెం స్థానాలు సిపిఎం, సిపిఐ పార్టీలకు కేటాయించే అవకాశాలున్నట్లు తెలుస్తుండటంతో భద్రాచలం సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్య పినపాకకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే జరిగితే పొంగులేటి ప్రధాన అనుచరుడు పాయం వెంకటేశ్వర్లుకు అవకాశం లేకుండా పోనుంది. ఈ నేపథ్యంలో పాయం వెంకటేశ్వర్లుకు అశ్వారావుపేట టిక్కెట్ ఇప్పించేలా పొంగులేటి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నప్పటికీ ఆ ప్రయత్నాలు కూడా ఫలించే అవకాశాలు లేనట్లు సమాచారం. మరో వైపు పొంగులేటిపై నమ్మకంతో ఉన్నత ఉద్యోగాన్ని వదిలేసుకొని సత్తుపల్లిలో తిష్టవేసిన కోడూరు సుధాకర్‌కు కూడా టిక్కెట్ లభించే అవకాశాలు లేనట్లుగా తెలుస్తోంది. సత్తుపల్లి నుండి మట్టా దయానంద్ కుటుంబానికే జిల్లాలోని కాంగ్రెస్ పెద్దలందరి ఆశీస్సులు ఉండటంతో మట్టా రాగమయి పేరు దాదాపుగా ఖరారవగా అటు వైరాలోనూ బాణోత్ రాందాస్ నాయక్ పేరు వినిపిస్తుంది.

దీంతో మొత్తంగా పొంగులేటి ప్రధాన అనుచరులందరికీ అధిష్టానం మొండి చేయే చూపుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోనూ కరివేపాకులమేనా అన్న నిట్టూర్పులు ఆ వర్గం నుండి వినిపిస్తున్నాయి.

బీఆర్ఎస్‌లో తమకు తగు ప్రాధాన్యత లేదని ఆపార్టీకి పొంగులేటి గుడ్‌బై చెప్పగా అతనితో పాటు ఆయన అనుచరులు కూడా బయటకు వచ్చేశారు. ఈ నేపథ్యంలో ఐదు నియోజకవర్గాల అభ్యర్థులను కూడా పొంగులేటి ముందుగానే ప్రకటించారు. కాగా తీరా కాంగ్రెస్ పార్టీలో చేరాక అంతా తారుమారవుతుండటంతో తలలు పట్టుకోవడం పొంగులేటి అనుచరుల వంతయింది.

# ఖమ్మంలో పోటీ చేయండి

(మొదటి పేజీ తరువాయి..)

కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పాలేరు సీటు విషయంలో కూడా తుమ్మలతో మాట్లాడారు. పాలేరుతో మీకున్న అను బంధం తమకు తెలుసని, అయినా పార్టీ బలోపేతం కోసం ఖమ్మం బరిలో ఉండాలని తుమ్ములను కోరారు. పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా క్రమశిక్షణ గల వ్యక్తిగా పాటిస్తానని తుమ్మల తన అంగీకారాన్ని తెలిపారు.

# ఖమ్మంను అన్ని కోణాల్లో అభివృద్ధి చేశాం




-గడచిన నాలుగేళ్లలో ఖమ్మం స్వరూపం పూర్తిగా మారిపోయింది

-నా పుట్టినరోజు సందర్భంగా గోళ్ళపాడు ఛానల్‌ను స్వయంగా అభివృద్ధి పనులు ప్రారంభించా

-నేడు ప్రజలపై దొంగ ప్రేమలు కురిపిస్తున్న వారు ఆ నాడు ఎక్కడికి పోయారు

-వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

-బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలో 12వ డివిజన్ నందు పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో వారి నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. అతి తక్కువ సమయంలో ఖమ్మంను అన్ని కోణాల్లో అభివృద్ధి చేశామని అన్నారు. గడచిన నాలుగేళ్లలో ఖమ్మం స్వరూపం పూర్తిగా మారిపోయిందని, ఇక్కడి నుండి ఉన్నత చదువుల కోసం ఇతర ప్రదేశాలకు వెళ్లి తిరిగి ఖమ్మం వచ్చిన వారు ఆశ్చర్యాన్ని వ్యక్త పరచడం చూసానని, నాకు స్వయంగా ఫోన్ ద్వారా చెప్పిన వారు అనేక మంది ఉన్నారని, అప్పుడు నేను చాలా సంతోషపడ్డానని, ఇదంతా ఒక్క రోజుల్లో సాధ్యం కాలేదని, ప్రణాళికా బద్ధంగా చేయడం ద్వారానే సాధ్యమైందని అన్నారు. ఒకప్పుడు గోళ్ళపాడు ఖమ్మం త్రీ టౌన్‌కు శాపంగా ఉండేదని, ఇన్ని ప్రభుత్వాలు వచ్చాయని, ఎవరైనా దాని అభివృద్ధికి కనీసం ఆలోచన చేశారా అని అన్నారు. కానీ ఎమ్మెల్యేగా గెలిచిన తొలి సంవత్సరమే నా పుట్టినరోజు సందర్భంగా గోళ్ళపాడు ఛానల్‌ను స్వయంగా అభివృద్ధి పనులు ప్రారంభించానని, ఈ విషయం మీ అందరికి తెలుసన్నారు. ఒక్కపుడు ఛీ అని చిదరించుకున్న గోళ్ళపాడు నేడు ఇదే గోళ్ళపాడు ఖమ్మం త్రీ టౌన్‌కు ఆహ్లాదానికి, క్రీడలకు, చిన్న పిల్లల ఆటలకు, పెద్దల ఆరోగ్యానికి నిలయంగా మారిందని అన్నారు. ఆరోజు మీరు ఎక్కడికి పోయారని, నేడు ప్రజలపై దొంగ ప్రేమలు కురిపిస్తున్న వారు ఆ నాడు ఎక్కడికి పోయారని, రాజకీయాల్లో ఉన్న వారే కదా ప్రజల పట్ల కనీస బాధ్యత ఉండొద్దా, కనీసం కాకరకాయ అన్న పంచినవా అని ప్రశ్నించారు. విజ్ఞులైన ప్రజలు ఆలోచన చేయాలని, ప్రజల కోసం పని చేసిన వారు ఎవరు, చేసే వారు ఎవరో ఆలోచన చేయాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇలా ఖమ్మం నగరం అనేక మున్సిపాలిటీలకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, వర్తక సంఘం చైర్మన్ చిన్ని కృష్ణారావు, గరికపాటి వెంకటేశ్వరరావు, వల్లభనేని రామారావు, కార్పొరేటర్ ప్రశాంతి లక్ష్మీ, పసుమర్తి రామోహన్, సందీప్, పసుమర్తి లక్ష్మణ్‌రావు, కొత్తా వెంకటేశ్వర రావు, అమరబోయిన వెంకటేశ్వర్లు, మాటూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో

(మొదటి పేజీ తరువాయి..)

రంగురంగుల పూలతో నిలువెత్తు బతుకమ్మలను పేర్చి ప్రధాన కూడళ్లలో ఒక చోట పెట్టి చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకలు అంబరాన్నంటాయి. దసరా సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు కూడా పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామాలు, పట్టణాలు బతుకమ్మ సంబురాలతో నిండిపోయాయి. ప్రధాన వీధుల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయాలు మహిళలతో కిక్కిరిసి పోయాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. తంగెడు, గులాబీ, చామంతి, మల్లె, మందార, బంతి తదితర పూలతో బతుకమ్మలను పేర్చారు. ఈ సంవత్సరం ఆశించిన వర్షాలు కురవకపోవడంతో పూలు కూడా పెద్దగా పూయలేదు. దీంతో మహిళలు పూల కోసం ఇబ్బందులు పడాల్సినవరిస్థితి నెలకొంది. కిలో బంతిపూలు రూ.100 ధర పలుకుతుంది. అయినప్పటికీ బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో మహిళలు పూలను కొనుగోలు చేసుకొని బతుకమ్మలను పేర్చారు. తంగెడుపువ్వు కూడా సరిగా దొరక్కపోవడంతో ఉన్న పూలతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ తెలంగాణ సాంప్రదాయం సంస్కృతి ఉట్టిపడే విధంగా బతుకమ్మలను పేర్చి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమైన రంగురంగుల పూలతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. బతుకమ్మపండుగ సాంప్రదాయం ఏ విధంగా మొదలైందో చెప్పుకునేందుకు పలు కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాములు పెత్తందార్లతో నలిగి పోతున్న తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళలు బతుకులు దుర్భరంగా ఉండేవి. నవాబులు, భూస్వాములు. పెత్తందార్ల అకృత్యాలకు నలిగిపోయిన వారు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న వారిని తలుచుకుంటూ తోటి మహిళలు బాధపడ్డారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుక మ్మ, బతుకమ్మ అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో…పాట వెనుక ఉన్న మర్మం ఇదేనని మహిళలు అంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా బతుకమ్మ పాత్ర ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మ సంబురాలు ఖండంతారాలకు చేరాయి. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకలు మొదటి రోజు ఎంగిలిపువ్వుతో ప్రారంభమవుతాయి.

రెండవ రోజు అటుకుల బతుకమ్మ, మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాల్గవ రోజు నాను బియ్యం బతుకమ్మ, ఐదవ రోజు అట్ల బతుకమ్మ, ఆరవ రోజుల అలిగిన బతుకమ్మ, ఏడవ రోజు వేపకాయ బతుకమ్మ, ఎనిమిదవ రోజు వెన్నెముద్దల బతుకమ్మ, తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకుంటారు. ప్రతి రోజుఅమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు. బతుకమ్మలను ఒక చోట పెట్టి చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ వేడుకలు పూర్తవ్వగానే బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఏ రోజు పూలను ఆ రోజు తీసుకొచ్చి బతుకమ్మలను పేర్చి తొమ్మిది రోజులు ఆనందోత్సాహాలతో వేడుకలను జరుపుకుంటారు. బతుకమ్మ ఆడడం పూర్తవ్వగానే మహిళలంతా బతుకమ్మలను చెర్వుల్లో నిమజ్జనం చేశారు.

# ప్రభుత్వ విప్‌గా భద్రాద్రికి చేసిందేంటి ?

**భద్రాచలం, ప్రభాతవార్త :**

బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ప్రభుత్వ విప్‌గా ఉండి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ఉండి భద్రాచలానికి రేగా కాంతారావు చేసింది ఏమిటో చెప్పాలని, ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వడం భద్రాచలం అభివృద్ధి చేసి చూపిస్తామని అంటున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు పదేళ్ళు అధికారంలో ఉండి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి హోదాలు పెట్టుకునే మీరు భద్రాచలానికి ఏం చేశారో ప్రజల్ని ఎలా మోసం చేశారో కూడా చెప్పాల్సిన అవసరం ఉందని భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య ధ్వజమెత్తారు. శనివారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. భద్రాచలం పట్టణానికి ఐదు గ్రామపంచాయతీలు కలిపేది పోయి ఉన్న ఒక్క గ్రామపంచాయతీని మూడు ముక్కలుగా చీల్చేస్తుంటే కూడా నోరు మెదపలేని మీరు ఏదో అభివృద్ధి చేస్తారని, మళ్ళీ ప్రజలను మోసం చేయడానికి దిగి వచ్చారా అని దుయ్యబట్టారు. రాముల వారి ఆలయ అభివృద్ధికి ఇస్తానన్న రూ.100కోట్లు ఇవ్వకపోగా 10 సంవత్సరాలుగా కనీసం ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటీ కూడా వేయని ప్రభుత్వం భద్రాచలాన్ని అభివృద్ధి చేస్తుందా అని ప్రశ్నించారు. గోదావరి వరదల బారి నుండి కాపాడడానికి రూ.1000కోట్లు వెంటనే మంజూరు చేస్తానని చెప్పిపోయిన సీఎం కేసీఆర్‌ను వెతుక్కో .. ఇక్కడికి వచ్చి కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేయడం కాదని హితవు పలికారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఐటిడిఏలో పెట్టాల్సిన పాలక మండలం సమావేశాన్ని



కూడా భద్రాచలం ఐటిడిఏలో కాలవ్యవధిలో పెట్టకుండా గిరిజన ప్రజలను మోసం చేసింది మీ ప్రభుత్వం కాదా అని, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి కనీసం పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు కూడా తీసుకురాలేని చేతకాని ప్రభుత్వం భద్రాచలాన్ని అభివృద్ధి చేస్తాం, తీర్చిదిద్దుతామని, కల్లిబొల్లి మాటలు చెప్పి మళ్ళీ ప్రజలను మోసం చేయడానికి వచ్చారా అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో పుట్టి పెరిగిన రేగాకు కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయికి దిగి వచ్చావా అని, తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రాన్ని వ్యతిరేకిస్తూ వెనుక ముందు పోలీసు ఎస్కార్ట్లు పెట్టుకుని తిరిగిన నువ్వు .. నన్ను విమర్శించే స్థాయి నీకుందా .. డబ్బు అధికారం ఎక్కడుంటే అక్కడ అడుక్కొని చేరే నీకు .. నాకు పోంతన అని ప్రశ్నించారు. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి నా బాధ్యత ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచి తీరుతాం .. అది కాంగ్రెస్‌తోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతిర్యాల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్‌రెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు, బలుసు సతీష్, లంకా శ్రీనివాసరావు బంధం శ్రీనివాస్‌గౌడ్, కనుబుద్ది దేవా, బత్తుల తిరుపతయ్య, పందాల సరిత, పిలకా వెంకటరమణారెడ్డి, ఆరిఫ్, తుమ్మల రాణి, కళ్యాణి, గౌరీ, జానకి, హసీనా, వసీమ, రూప, జయ, నీరజ, రామ్మోహన్‌రెడ్డి, రేవతి, కోడి చంటి, పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాదయాత్ర

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్



కామేపల్లి, ప్రభాతవార్త: ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతను కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర నిర్వహించారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్రను ప్రారంభించారు. ఈ నెల 7న గద్వాల జోగులాంబ జిల్లాలోని అలంపూర్ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మహాజన సోషలిస్టు పార్టీ వ్యవస్థాపకులు సామాజిక పరివర్తకులు మందకృష్ణ మాదిగ జోగులాంబ దేవాలయంలో పూజలు నిర్వహించి నవంబర్ 7వ తేదీ వరకు మాదిగల విశ్వరూప మహాపాదయాత్రను ప్రారంభించడం జరిగింది. ఈ పాదయాత్రకు మద్దతుగా నిర్వహించారు. పాదయాత్ర మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పర్యటించి ఎస్సీ వర్గీకరణ జీవో అమలు కోసం మాదిగ ఉపకులాల ప్రజలందరినీ హైదరాబాద్ విశ్వరూప మహాసభకు తరలించడానికి నిర్వహించడం జరుగుతుందని పాదయాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహాజన సోషలిస్ట్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంగూరు ఆనందరావు మాదిగ స్పష్టం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... మందకృష్ణ మాదిగ చేపట్టిన మాదిగల విశ్వరూప మహాపాదయాత్ర హైదరాబాద్ నడిబొడ్డుకు చేరుకోకముందే ఎస్సీ వర్గీకరణ జీవో అమలు కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ తక్షణమే చర్యలు తీసుకొని జీవో అమలును చిత్తశుద్ధితో చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కూడా జరగబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ జీవో అమలు కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బేషరతుగా మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో, దేశంలో ఎస్సీ వర్గీకరణ జీవో అమలు కోసం మాదిగ ఉపకులాల ప్రజలు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుంటే కేంద్రంలో , రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలక ప్రభుత్వాలు "నిమ్మకు నిరెత్తినట్లు"గా వ్యవహరించడం సరికాదు అన్నారు. ఈ జీవో అమలు చేస్తే ప్రభుత్వాలకు పైసా ఖర్చు ఉండదని, పైసా ఖర్చు లేని సామాజిక న్యాయం జీవో అమలు కోసం గత 3దశాబ్దాలుగా ఎందుకు ముందుకు రావట్లేదని నిలదీశారు. ఈ పాదయాత్రలో ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా, మండల నాయకులు మందుల ప్రభాకర్ మాదిగ, పగిడిపల్లి ప్రభాకర్ మాదిగ, పాటింబడ్ల ప్రసాద్ మాదిగ, మామిడాల మోహన్‌రావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వచ్చింది ఉయ్యాలో .. -సందడి తెచ్చింది ఉయ్యాలో ..



మోటకొండూర్, ప్రభాతవార్త : ఆశ్వయుజ మాసం మహాలయ అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ. పండుగ తొమ్మిది రోజులు ప్రతి వీధి, ప్రతి పల్లె, ప్రతి ఇల్లు ఎంతో సందడిగా మారిపోతుంది. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై, సద్దుల బతుకమ్మతో ముగిసే ఈ పండుగ తెలంగాణ రాష్ట్ర పండుగగా మారి తెలంగాణలో ప్రతి ఆడబిడ్డలు అడుగుతో అడుగు కలుపుతూ పాటతో పరవశిస్తూ తొమ్మిది రోజుల సందడి చేస్తారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ. ఈ బతుకమ్మకు నువ్వులు, బియ్యం పిండి, నూకలు అన్ని కలిపి నైవేధ్యంగా పెడతారు. సద్దుల బతుకమ్మ -చివరి రోజు పండుగ ఇది. మొదటి ఎనిమిది రోజుల పండుగ చేయకపోయినా ఈ చివరి రోజు మాత్రం తప్పకుండా జరుపుకుని తీరుతారు. ఈ రోజే దుర్గాష్టమి కూడా జరుపుకుంటారు. పెరుగన్నం, చింతపండు పులిహోరా, నిమ్మకాయ పులిహోరా, కొబ్బరి అన్నం, నువ్వుల అన్నం, ఇలా అయ్యిదు రకాల నైవేధ్యం పెడతానేజ ఎంగిలి పూల బతుకమ్మ పండుగ సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో మహిళలు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అందులో భాగంగా మండల కేంద్రంలోని రాజీవ్‌నగర్ కాలనీలోని మహిళలు తీరొక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చి కోలాటాలతో నృత్యాలతో తెలంగాణ సాంప్రదాయ బద్ధంగా ఎంగిలిపూల బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో పిల్లల ఆటలు ఆకర్షణీయంగా నిలిచాయి.

# దేశంలో ఎక్కడా లేని విధంగా ఆలేరులో ప్రజా దర్బార్



తుర్కపల్లి ప్రభాతవార్త: దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజాసమస్యలను పరిష్కరించడం కోసం ప్రజా దర్బార్‌ను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే గొంగిడా సునీత మహేందర్ రెడ్డి అని బిఆర్ఎస్ పార్టీ యువనాయకులు గట్టు తేజస్వీ నిఖిల్ అన్నారు. తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆలేరు నియోజకవర్గ ప్రజలు తమ సమస్య తీరుతుందో తెలియక ప్రజలు ఉబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని ప్రజల సమస్యలను తీర్చడానికి ప్రతి శనివారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అని ఆయన అన్నారు. ప్రతి మారుమూల గ్రామానికి నేడు రోడ్లను తెచ్చిన ఘనత గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిదే అని అన్నారు. మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో యువత చెడుదారులు పట్టకుండా క్రీడా పోటీలు నిర్వహిస్తూ యువతను ఉత్తేజపరిచిన ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అని తెలిపారు. ఉద్యోగ నోటిఫికేషన్లు వస్తే ప్రత్యేక కోచింగ్ చింతలను ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పించారని తెలిపారు. వేలాది మంది యువకులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లను ఇప్పించారని పేర్కొన్నారు. అంతేగాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి చేరవేసిన ఘనత గొంగి సునీత మహేందర్‌రెడ్డి అని తెలిపారు. మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకొని ఆలేరును మరింత అభివృద్ధి చేయాలని కోరారు. మాదాపూర్ ఉపసర్పంచ్ సీతరాజు యాదవ్, ఆలేరు నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు క్రాంతి, లక్ష్మణ్, సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి శ్రీకాంత్, రాసాల ఐలేష్, మాదాపూర్ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ఎరుకల శ్రీకాంత్ రాజు, భాస్కర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించవద్దు...



కామేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త: ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీల వారు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించవద్దని కామేపల్లి ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ శనివారం కోరారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలని అనుకుంటే 48గంటల ముందుగా రిటర్నింగ్ ఆఫీసర్ కి సువిధ యాప్ ద్వారా అప్లై చేసుకోవాలన్నారు. ప్రతి రాజకీయ కార్యక్రమానికి విడి విడిగా అనుమతులను తీసుకోవాలన్నారు. ఈ విషయంలో అనుమానం ఉన్న యెడల అవగాహన కొరకు రిటర్నింగ్ ఆఫీసర్‌ను సంప్రదించాలని అన్నారు. ఒకే స్థలం గురించి కానీ, ఒకే రూటులో ర్యాలీకి సంబంధించి 2పార్టీల వారు పర్మిషన్ కోసం అగిగితే ముందుగా ఎవ్వరు ధరఖాస్తు చేస్తే వారికి ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. మైక్ పర్మిషన్ తీసుకుంటే ఉదయం 6గంటల నుండి రాత్రి 10గంటల వరకు మాత్రమే దాన్ని వాడుకోవాలన్నారు. పై నియమాలను ఉల్లంఘించిన వారిపై ఎలక్షన్ కోడ్ నియమాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఎన్నికల తనిఖీల్లో రూ. 2,30,000-ల నగదు సీజ్



పెనుబల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త పోలీస్‌ల ఎన్నికల తనిఖీల్లో భాగంగా శనివారం సాయంత్రం ఇంటిగ్రేటెడ్ ఇంటర్ బోర్డర్ చెక్‌పోస్టు ముత్తగూడెం వద్ద వియం. బంజర్ ఎస్సై సూరజ్ తమ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీలు చేస్తుండగా తిరువూరు వైపు నుండి చింతూరు వైపు వెళ్తున్న కారును తనిఖీ చేయగా కారులో రూ. 2,30,000/-ల నగదు గుర్తించి కారులో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏటపాక మండలం, గుండాల గ్రామానికి చెందిన రాచూరి చంద్రశేఖర్‌రావు అనే వ్యక్తిని విచారించగా సరైన పత్రాలు చూపించనందున ఇట్టి డబ్బులను పంచుల సమక్షంలో సీజ్ చేసి ఎఫ్ఎస్ఓ టీంకు అప్పగించారు.

## మండల వాసికి డాక్టరేట్ ప్రధానం

వలిగొండ, ప్రభాతవార్త : మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కట్ట శేఖర్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు. ఉస్మానియా యూనివర్సిటీలో సంస్కృత సబ్జెక్టులో చేసిన పరిశోధనకు గాను డాక్టర్ ముక్తా వాణి మార్గదర్శకంలో డాక్టరేట్ పట్టాను అందజేశారు. కట్ట శేఖర్ 2023 నుండి ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడిగా సమస్యలపై పోరాటం చేశారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి జేఏసీ నాయకుడుగా కీలకపాత్ర పోషించారు. డిగ్రీ ప్రైవేట్ లెక్చరర్స్ కమిటీ రాష్ట్ర అధ్యఓఉడుగా ప్రైవేటు లెక్చురర్స్ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేశారు. డాక్టరేట్ పట్టా పొందడంతో అతని కుటుంబ సభ్యులు, స్నేహితులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అతనికి అభినందనలు తెలిపారు.

## భక్తుల మన్ననలు పొందుతున్న హోంగార్డ్ భాస్కర్

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి దర్శనార్థమై చిత్తూరు నుండి వచ్చినటువంటి భక్తుడు కొండపైన గల ప్రసాదం కౌటర్ ముందు భాగములో మనీ పర్స్ మర్చిపోవడం జరిగింది. అట్టి మనీ పర్స్‌లో సెల్‌ఫోన్, వెండి పట్టీలు, ఏటీఏం కార్డ్స్ ఉన్నాయి. మనీ పర్స్ మర్చిపోయిన భక్తుడి వివరాలు తెలుసుకుని హోంగార్డ్ భాస్కర్ మనీ పర్స్ సెల్ ఫోన్, వెండి పట్టీలు ఆ భక్తుడికి అప్పగించారు. ఈ సందర్భంగా ఆ భక్తుడు హోంగార్డ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.




# వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

<u>భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :</u>

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా



తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## కాబోయే మంత్రి రేగాను గెలిపించుకుందాం

**-బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు**

<u>సారపాక, ప్రభాతవార్త :</u>



త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక శాసనసభ్యుడు రేగా కాంతారావును గెలిపించుకుని మంత్రి పదవి దక్కించుకుని మన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు అన్నారు. శనివారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో సారపాక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లానే అతిపెద్ద పారిశ్రామిక కేంద్రం అని, భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు రానున్నాయని, మన పక్కనే లక్ష్మీపురం ప్రాంతంలో భవిష్యత్తులో ఐదు నక్షత్రాల హోటల్ వెలిసే విధంగా అభివృద్ధి చెందుతుందని, కేటీఆర్ నేతృత్వంలో అనేక పరిశ్రమలు హైద్రాబాద్‌కు వస్తున్నాయని, అదేవిధంగా పినపాక నియోజకవర్గంలో కూడా పెద్ద ఇండస్ట్రీయల్ హబ్‌గా కానుందని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు బిక్కసాని శ్రీను, బీఆర్ఎస్‌వీ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, సారపాక టౌన్ అధ్యక్షుడు కొనకంచి శ్రీనివాస్, బాలి శ్రీహరి, సీనియర్ నాయకుడు పొడియం నరేంద్ర, మార్కెట్ బోర్డ్ డైరెక్టర్ బానోత్ శ్రీనివాస్‌నాయక్, పినపాక నియోజకవర్గ యూత్ విభాగం అధ్యక్షుడు చల్లకోటి పూర్ణచందర్‌రావు, ఆలే నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## తాలిపేరు ఎడమ కాలువలో తూటి కాడలు, పిచ్చిమొక్కలు ఏరివేత

**-ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టిన తాలిపేరు అధికారులు**

<u>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</u>



దుమ్ముగూడెం మండలంలోని తాలిపేరు ప్రధాన ఎడమ కాలువ ద్వారా ఆయకట్టు చివర భూములకు గత కొన్ని రోజులుగా సాగునీరు అందక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో తాలిపేరు అధికారులు ప్రధాన కాలువలోని తూటి కాడలు, పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి కాలువ ద్వారా ఆయకట్టు చివరి భూములకు సాగునీరు సక్రమంగా పారే విధంగా చర్యలు చేపట్టారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని 33.5 కిలోమీటర్ల నుండి 35.3 కిలోమీటర్లు అంజుపాక, కాటాయిగూడెం గ్రామాల మధ్య ఉన్న కాలువలో తూటి కాడలను, పిచ్చిమొక్కలను తొలగించారు. అలాగే 38.5 కిలోమీటర్ల నుండి 39.8 కిలోమీటర్ల మధ్య సుబ్బారావుపేట నుండి నడికుడి గ్రామం వరకు కాలువలో ఉన్న పిచ్చిమొక్కలను, చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించారు. దీంతో కాలువలోని నీటి ప్రవాహం పెరిగి ఆయకట్టు చివర ఉన్న భూములకు సాగునీరు వెళ్తుందని ఆయకట్టు రైతులు వ్యక్తం చేశారు. అలాగే ఈ సంవత్సరంలోని తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో ఆయకట్టు చివరి భూములకు సాగునీరు ప్రశ్నార్థకరంగా మారింది. ఇంకా రెండు రోజుల పాటు ప్రధానంగా ఎడమ కాలువలో ఈ పనులు జరిపించనున్నట్లు తాలిపేరు ఏఈ సుహాస్ ప్రభాతవార్తకు తెలిపారు.

## ములకపాడు ప్రధాన రహదారిపై స్వచ్ఛందంగా గుంతలు పూడ్చివేత

**-శ్రమదానం చేసిన ములకపాడు గ్రామ యువకులు**

<u>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</u>



భద్రాచలం - చర్ల ప్రధాన రహదారి దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామం వద్ద ప్రధాన రహదారిపై భారీ గుంతలు ఏర్పడి తరుచూ ప్రమాదాలు సంబవించడంతో ఆ గ్రామానికి చెందిన పలువురు యువకులు శనివారం శ్రమదానం చేసి గుంతలను పూడ్చారు. ఇటీవల వెంకటాపురం, చర్ల మండలాల నుండి నిత్యం అధిక సంఖ్యలో ఇసుక లారీలు భద్రాచలం వెళ్లడంతో భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై భారీ గుంతలు పడ్డాయి. దీంతో నిత్యం ఆ రహదారిపై తిరిగే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి సమయంలో ములకపాడు వద్ద గుంతలు కనపడక ద్విచక్రవాహనదారులు కింద పడి తీవ్ర గాయాల పాలవుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ములకపాడు గ్రామానికి చెందిన యువకులు బీ.క్రాంతి, కే.మధు, ఆనంద్, సురేష్, తదితర యువకులు రహదారిపై పడ్డ గుంతలను మట్టితో పూడ్చారు. వీరు చేసిన సంఘ సేవా కార్యక్రమానికి పలువురు వాహనదారులు అభినందించారు.

## అక్రమ టేకు కలప పట్టివేత

**-చింతగుప్ప సమీపంలో అటవీ శాఖ అధికారుల దాడులు**

**రూ.1.63లక్షల టేకు కలప స్వాధీనం**

<u>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</u>



దుమ్ముగూడెం అటవీ రేంజ్ అధికారి కనకమ్మ ఆధ్వర్యంలో శనివారం దుమ్ముగూడెం మండలం చింతగుప్ప గ్రామ సమీపంలో దాడులు నిర్వహించి టేకు కలపను స్వాధీన పరుచుకున్నారు. దుమ్ముగూడెం అటవీ రేంజ్ పరిధిలోని దుమ్ముగూడెం మండలం చింతగుప్ప గ్రామ సమీపంలో అక్రమంగా టేకు దిమ్మలను సైజులు చేసి దాడి ఉంచారనే సమాచారంతో ఈ దాడులను నిర్వహించారు. ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న చింతగుప్ప గ్రామ సమీపంలో ఒక కాలువ వద్ద 46 టేకు దిమ్మలను సైజులుగా చేసి కిటికీ గుమ్మాలకు ఉపయోగించే సైజులను స్వాధీన పరుచుకున్నారు. స్వాధీన పరుచుకున్న టేకు కలప విలువ సుమారు రూ.1,63,453లు అటవీ శాఖ అధికారులు అంచనా వేశారు. పట్టుకున్న టేకు కలప సైజులను భద్రాచలం డివిజన్ కార్యాలయానికి తరలించారు. ఈ దాడుల్లో ఫారెస్టు సిబ్బంది నరేష్, వెంకటరత్నం, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న వైష్టవి ఫోటో స్టూడియో అధినేత

**-పశు వైద్యాధికారి సహకారంతో ఆవుకి గిట్టలు తొలగింపు**

<u>బూర్గంపహాడ్ ప్రభాతవార్త:</u>



సారాపాక పరిధిలోని గాంధీ నగర్ వీధుల్లో తిరిగే ఒక ఆవుకు కొన్నేళ్లుగా గిట్టలు పెరిగి నడవడానికి వీలు లేకుండా కొద్ది దూరం మాత్రమే తిరిగి ఆహారం తీసుకుంటుంది అనే విషయం తెలుసుకుని ఈ విషయం జిల్లా ఎస్పీసీఏ సభ్యులు ఏలిపే ఉదయ్‌కుమార్‌కు స్థానిక వైష్టవి ఫోటో స్టూడియో సుబ్రమణ్యం సమాచారం అందించారు. ఆవు మొరంపల్లి బంజర వెటర్నరీ వసూ వైద్యశాల అధికారి డాక్టర్ రవీంద్ర దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి వారి సిబ్బందిని పంపి ఆవు కాలి గిట్టలను అనవసరం మేరకు తొలగించారు. ఈ కార్యక్రమంఓల స్థానిక పశువైద్య సిబ్బంది సుబ్బలక్ష్మి, నగేష్, జంతు ప్రమికులు, గో ప్రేమికులు జాదవుల గోవర్ధన్, డి.మణికంఠ, ఎం.వి సుబ్రహ్మణ్యం, రవితేజ, రాజు, వై.కామేశ్వరరావు తదితరులు పాల్గొని గోమాతకు సేవలు అందించారు.

## నిత్యాన్నదానానికి విరాళం

<u>భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :</u>

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదా పథకానికి హైద్రాబాద్‌కు చెందిన వేణుమాధవ్, శిరీష దంపతులు రూ.1లక్ష విరాళాన్ని సమర్పించారు. శనివారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన అధికారులకు అందజేశారు. శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.






# తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతీక

*మరిపెడ, అక్టోబర్14, ప్రభాతవార్త*

తెలంగాన సాంస్కృతిక సాంప్రదాయాలకు అద్దంపట్టి ప్రతి తెలంగాణ మహిళ సగర్వంగా ఆడుకునే ఆటవిడుపు పండుగ బతుకమ్మ పండుగ. ఎంగిలిపూల బతుకమ్మ భాద్రపద మాసం మహాలయ అమావాస్య రోజు ప్రారంభమై ఎనిమిది రోజుల పాటు ఆడపడుచుల నీరాజనాలు అందుకొని తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మతో సాగిపోయే పండుగ బతుకమ్మ పండుగ. ఈ పండుగను పురస్కరించుకొని శనివారం మున్సిపాలిటి కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు తీరొక్క పూలతో తంగేడు, గుమ్మడి, గునుగు, కట్లబంతి, చామంతి వంటి పూలతో బతుకమ్మను పేర్చి ఊరి చివరకు తీసుకెళ్లి బతుకమ్మల చుట్టూ చేరి చప్పట్లతో వలయంగా తిరుగుతూ ఒక్కొక్క పువ్వేసి చందమామ, ఒక్కజాము ఆయ చంద మా మ.. శ్రీలక్ష్మి నీమహిమలు గౌరమ్మ.. చిత్రమై పోతున్నమ్మా.. తూర్పున తులసి వర్షం కురిసే ఉయ్యాల్లో పోయిరా బతుకమ్మ పోయిరావమ్మ అంటూ పాటలు పాడారు. ఆయా గ్రామాలలో ఆచారాన్ని బట్టి చెరువులు, కుంట లకు తీసుకెళ్లి సంబరంగా సంధ్యాసమయానికి ముందు ఆడి ఆ తర్వాత చెరువులలో నిమజ్జనం చేశారు.

### ఎంగిలి పూలబతుకమ్మ సంబురం

*గార్ల, అక్టోబర్14 ప్రభాతవార్త:*

దసరా నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మొదటి రోజైనా శనివారం మండలంలో ఆడపడుచులు తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి ఎంగిలి పూలబతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. మండంలోని అన్ని గ్రామాలలో మహిళలు, ఆడపడుచులు బతుకమ్మ సంబరాలలో మునిగినారు. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు మండలంలో శనివారం ప్రారంభమైన ఎంగిలి



పూలబతుకమ్మ నుండి నవరాత్రులు బతుకమ్మ వేడుకలు వైభవంగా జరుపుకొనుటకు మహిళలు అత్యుత్సాహంగా సన్నాహాలు చేసారు. కొత్తగా పెండ్లి అయన ప్రతిఆడపడుచు, కొత్తపాత ఆడపడుచులు అత్తవారింటి నుండి తమ పుట్టింటికి వచ్చారు. ఒకరోజు ముందుగా ప్రకృతి వరంగా ఈకాలంలో అడివిలో అరుదుగా పూసే తంగేడు, గునుగుపూలు, గుమ్మడిపూలు, సీతమ్మజడపూలు, మందారపూలు, బీరపూలు, గోరంటపూలు, రుద్రాక్షపూలు, తీరొక్క రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఊరులోని మహిళలందరు ఒకచోటకు చేరి బతుకమ్మ అటలు ఆడటం జరుగుతుంది. మండల కేంద్రంలో మొదటి రోజు మహిళలు మద్యాహ్నం కడుపుకు ఎంగిలిపడి ఒకరోజు ముందుగా సేకరించిన తీరొక్క పూలతో ఎంగిలి బతుకమ్మను పేర్చి మహిళలు, ఆడపడుచులు ప్రతిఇంటినుండి పేర్చిన బతుకమ్మను నెత్తిన పెట్టుకుని సాయంకాలం స్థానిక శివాలయంలో చేరుకుని ఒకచోట బతుకమ్మలు చేర్చి బతుకమ్మ.. బతుకమ్మ.. ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ..



ఉయ్యాలో అంటు మహిళలు బతుకమ్మపాటలు, ఆటలు, కోలాటాలుఆడి అన్నిబతుకమ్మలను శివుణివద్దకు చేర్చి ఘనంగా ఎంగిలి బతుకమ్మను పూర్తిచేసారు. గ్రామపంచాయితీ ఆద్వర్యంలో సర్పంచ్ అజ్మిరా బన్సిలాల్ బతుకమ్మల వద్ద మహిళలకు ఏలాంటి ఇబ్బందుల తలేత్తకుండా కరెంట్ దీపాలతో భారి ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు. అనంతరం ఆయన బతుకమ్మ పండుగ విశిష్టత గూర్చి వివరించారు. ఎస్సై బాణోత్ వెంకన్న పోలీస్, మహిళా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, వార్డు సభ్యులు తోడేటి శ్రీనివాస్, అధికసంఖ్యలో మహిళలు, పంచాయితీ సిబ్బంది, పిల్లలు, యువతీయువకులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి....



*ఎర్రుపాలెం,అక్టోబర్ 14, ప్రభాతవార్త :*

వాహన తనిఖీలు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో గణేష్ శనివారం పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఇంటి గ్రేటెడ్ చెక్ పోస్టులో ఆర్డీవో గణేష్ వాహన తనిఖీలలో భాగంగా పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈయన వెంట మధిర సీఐ వసంత్‌కుమార్, ఎర్రుపాలెం ఎస్సై ఎం సురేష్, గిరిదర్, రవిలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ



*కురవి, అక్టోబర్14, ప్రభాతవార్త*

మండలంలోని పలు గ్రామాల్లో ఎంగిలిపూల బతుకమ్మను శనివారం ఆయా గ్రామాల చెరువుకట్టల వద్ద పిల్లలు, ఆడపడుచులు, పెద్దలు ఘనంగా నిర్వహించుకున్నారు. రంగురంగు పూలతో బతుకమ్మను పేర్చి పసుపుతో గౌరమ్మను తయారు చేసి బతుకమ్మ మద్యలో అలంకరించి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఆయా గ్రామాలలో చెరువుకట్టల వద్దకు తీసుకొచ్చిన బతుకమ్మలను ఒక్క దగ్గర పేర్చి బతుకమ్మ పాటలతో ఆడిపాడారు. మహిళలు, పిల్లలు బతుకమ్మ పాటలతో సందడి వాతావరణం నెలకొంది. బతుకమ్మలను చెరువులో వదిలి ఆడపడుచులు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహారావు, ఎంపిటిసి చిన్నం భాస్కర్, గ్రామ పెద్దలు నాగిరెడ్డి, దామోదర్, రాజునాయక్, కృష్ణమూర్తి, పాల్గొన్నారు.

## పశువుల్లో గాలికుంటు వ్యాధి టీకాలు

*కురవి, అక్టోబర్14, ప్రభాతవార్త*

సుదనపల్లిలో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాది టీకాలు వేశారు. విద్యార్థినిలు ఎన్.హరిప్రియ, కీర్తన, ప్రవళిక, రికిత, రంజనిలు రూరల్ అవెర్‌నెస్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రొగ్రామ్‌లో భాగంగా జాతీయ కృత్రిమ గర్బదారణ కార్యక్రమంలో పాల్గొని నివేదికలు తయారుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యుడు బి.రాంచంద్, ఇతర పశవైద్యాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలసిన నూతన ఎస్పి

*మహబూబాబాద్, అక్టోబర్14, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లా నూతన ఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన సంగ్రామ్ సింగ్ జి పాటిల్ శనివారం ఐడిఓసిలోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ శశాంకను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన ఎంగిలిపూల బతుకమ్మ



*మహబూబాబాద్, అక్టోబర్14, ప్రభాతవార్త*

బతుకమ్మ పండుగ సందర్భంగా శనివారం మానుకోట పూలవనంలా మారిపోయింది. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ రోజున మహిళలు తీరొక్క పూలు తంగేడు, గునుగు, బంతి, చామంతిపూలతో అందంగా అలంకరించి పసుపు కాని గుమ్మడి పూవ్వును గాని చేసి బతుకమ్మ మద్యలో గౌరమ్మను ఉంచుతారు. మహిళలు చిన్నాపెద్ద తారమ్మం లేకుండా కులమతాలకు అతీతంగా అందరు కలసి మేళ తాలాల మద్య పేర్చిన బతుకమ్మలను తమకు దగ్గర్లోని ఆలయాల్లో ఉంచారు. బతుకమ్మల చుట్టూ చేరి బతుకమ్మ పాటలు, ఆటలతో అలరించారు. పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో మహిళలు పెద్దఎత్తున బతుకమ్మలతో చేరుకొని పాటలు పాడుతూ బతుకమ్మను ఆడుకున్నారు. ప్రసాదాలను ఒకొరికొకరు పంచుకొని వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. కన్యకాపరమేశ్వరి ఆలయం, రామమందిరంలో, నిజాం చెరువు ప్రదేశాల్లో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

## ప్రవళిక ఆత్మహత్య ప్రభుత్వహత్యయే

*గార్ల, అక్టోబర్14 ప్రభాతవార్త:*

గడిచిన 9యేండ్ల కాలంలో ఉద్యోగాలు భర్తిచేయక నిరుద్యోగులకు నిరాశ మిగిల్చి ఆత్మహత్యలు చేసుకోవడానికి బిఆర్‌ఎస్ ప్రభుత్వమే కారణమని ప్రవళిక ఆత్మహత్య ముమ్మ్మాటికి ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనమని కాంగ్రేస్‌పార్టి మండల కార్యనిర్వహక అద్యక్షులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్ ఆరోపించారు. శనివారం కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతు డిఎస్సి పరీక్షలు వాయిదా పడటంతో మళ్ళి ఎప్పుడు జరుగుతాయో లేదో అని మానసిక ఆందోళనలకు గుర్రై ఆత్మహత్య చేసుకుందని, ఆమే కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, శంషాద్‌బేగం, దీకొండ రాము, బాపనపల్లిసుందర్, ఎద్దురవి, హకీం, నానిగౌడ్, తదితరులున్నారు.

ప్రవళిక మనస్థాపానికి గుర్రై ఆత్మహత్యకు చేసుకుందని ఆమే కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమనాయకులు భూక్య నాగేశ్వరావు శనివారం వేర్వేరుగా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## ప్రవళిక ఆత్మహత్యకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



*కామేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

ప్రవళిక ఆత్మహత్యకు నిరసనగా కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్ రోడ్ నుండి ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వరకు మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రవళిక ఆత్మకు శాంతి చేకూరాలని జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి మాట్లాడుతూ.... ఈ అసమర్ధ బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున ఆత్మహత్యలు జరుగుతున్నాయని అన్నారు. హైదరాబాదులో హాస్టల్‌లో ఉంటూ గత 2వ సంవత్సరాలు నుంచి గ్రూపు 2కోచింగ్ తీసుకుంటూ ఎంతో మెరిట్ సాధించిన విద్యార్ధిని అసమర్ధ ముఖ్యమంత్రి వల టీసీపీఎస్సీ ఇచ్చిన నోటిఫికేషన్లు పలుమార్లు వాయిదా పడటం వలన, అలాగే రాసిన ఎగ్జామ్స్ కూడా పేపర్ లీకేజీల వలన ఎన్నో అప్పులు చేసి తల్లిదండ్రులు చదివిస్తున్న తనను, ఈ ప్రభుత్వంలో నాకు ఉద్యోగం రాదని మనస్థాపన చెంది ఆత్మహత్య లెటర్ రాసి చనిపోవడం ముఖ్యమంత్రికి సిగ్గుచేటని వెంటనే ముఖ్యమంత్రి పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని, చనిపోయిన కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇకపై విద్యార్థులు, నిరుద్యోగులు మనోధైర్యంతో నిర్బయంగా ఉండి రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో చదువుకున్న గ్రాడ్యుయేషన్ అందరికి కూడా ఉద్యోగం వస్తుందని మనం కలలు కన్నా తెలంగాణ రాష్ట్రంలో కల నెరవేరేది అన్నారు. ఈ ర్యాలీలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డితోపాటు ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవుళ్ళ రామకృష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, మండల కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, నల్లమోతు వెంకటనర్సయ్య, కామేపల్లి సర్పంచ్ అజ్మీర అర్జున్, కామేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా లాలునాయక్, కొర్ర రాములు, సర్పంచ్ భూక్యా విజయ మోహన్, ఉప సర్పంచ్ బానోతు బాబు, చామంతులు విశ్వనాధం, భూక్య బాలునాయక్, కమటం వెంకటేశ్వర్లు, మేకల అశోక్, చల్ల శ్రీరాములు, కుచెపు కృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలోతు శివ, మాలోత్ బావుసింగ్, బానోతు రమేష్, గుండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

- సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణకు దిగడం నేరం
- అలాంటి వారిపై చట్టప్రకారం కేసులుంటాయి
- గ్రూప్ అడ్మిన్‌లే బాధ్యత వహించాలి
- సీఐలు కరుణాకర్, రమేష్, మురళీ



కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:

రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఎవరైనా సోషల్ మీడియాలో విద్వేషకర, రెచ్చగొట్టే, తప్పుడు పోస్టులు పెడితే వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్న నేపద్యంలో కొత్తగూడెంలోని వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్ సీఐలు తమ తమ పరిధిలో ఉన్న ప్రజలకు, యువతీ యువకులు, రాజకీయ నాయకులకు పలు సూచనలు చేశారు. ఈ మేరకు వన్‌టౌన్ సీఐ కరుణాకర్, టూటౌన్ సీఐ రమేష్, త్రీటౌన్ సీఐ మురళీలు వేరువేరుగా మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో హెచ్చరికలు జారీ చేశారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన చిత్రాలు, వీడియోలను పోస్టు చేయవద్దని, వ్యక్తిగత దూషణకు దిగడం, వార్నింగ్ ఇవ్వడం, అంతర్గత వివరాలు గురించి అనవసర పోస్టులు, కామెంట్లు, సోషల్ మీడియాలో పెట్టవద్దని అన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని పోలీసులు నిరంతరం గమనిస్తూనే ఉంటారని, అలాంటి వారిపై చట్టప్రకారం కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

**- గ్రూప్ అడ్మిన్‌లే బాధ్యత వహించాలి :** వాట్సాప్ గ్రూపుల్లో ఎవరైనా తప్పుడు పోస్టులు పెట్టినా, అసభ్యకర, రెచ్చగొట్టే, గొడవలు దారితీసే పోస్టులు పెట్టినా గ్రూప్‌ను మెయింటైన్ చేస్తున్న అడ్మిన్‌లే బాధ్యత వహించాలి. సమాజంలోని వ్యక్తులపై, సంస్థలపై కానీ తప్పుడు, రెచ్చగొట్టే ఆరోపనలు చేసినా, అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రాం, టెలీగ్రామ్, యూ ట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకొని తప్పుడు విద్వేషకర పోస్టులు చేస్తే తగిన చర్యలు తప్పవన్నారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తగా అప్రమత్తతో వ్యవహరించాలి. లేదంటే కఠిన చర్యలు తప్పవని, ముఖ్యంగా యువత వారి భవిష్యత్తును అనవసర పోస్టుల ద్వారా బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సీఐలు సూచించారు.

**- సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణకు దిగడం నేరం :** ఎన్నికల సమయంలో సోషల్ మీడియా వేదికగా చాలా మంది తమ నాయకుల ఫోటోలతో, తామే గెలుస్తామంటూ.. లేదా అత్యధిక మెజార్టీ తమకే వస్తుందని, లేదా ఇతర పార్టీలు ఏం చేస్తున్నాయం టూ వారిని కించపరుస్తూ, వారిని అవమాన పరిచేలా, కుల, మత దూషణలు చేస్తూ పోస్టులు చేయడం, ఒక వ్యక్తిని టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో అతన్ని కించ పరిచేలా పోస్టులు చేయడం, దూషణకు దిగడం నేరం. అలాంటి వారు ఎవరైనా సరే పోస్టు చేసిన వారి వివరాలను సేకరించి పోలీసులు వారిపై కేసులు నమోదు చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. విధ్వంసాలు సృష్టించే ఎలాంటి పోస్టులు సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దని, ఒకవేళా ఎవరైనా పోస్ట్ చేస్తే ఉపేక్షించేది లేదంటూ చెప్పకనే చెప్తున్నారు. మంచి పనులకే సోషల్ మీడియాను వాడుకోవాలని, ఇలాంటి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పనులను వినియోగించవద్దంటూ పోలీసు అధికారులు తగు సూచనలు చేస్తున్నారు.

**- చట్టప్రకారం కేసులు తప్పవు...:** ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా, గొడవలు, కొట్లాటలకు దారితీసేలా సోషల్ మీడియా వేదికగా ఎవరైనా పోస్టులు చేస్తే అలాంటి వారు ఎవరైనా సరే చట్ట ప్రకారం కేసులు తప్పవంటూ సీఐలు హెచ్చరిస్తున్నారు. అందరికీ అర్ధమయ్యేలా ఇప్పటికే ఈ విషయాలపై పలువురికి సూచనలు చేశామని, గతంలో జరిగిన ఎన్నికల సమయంలో గొడవలు, అల్లర్లు సృష్టించిన వారి వివరాలు సేకరించి వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నామని, ఈసారి జరిగే ఎన్నికలు సజావుగా జరిగేలా చరనయలు తీసుకుంటామని చెప్పారు. ఎవరైనా సరే ఇతరులను కించపరిచేలా పోస్టులు చేస్తే మాత్రం ఉపేక్షించేది లేదంటూ స్పష్టం చేస్తున్నారు.

## ప్రవల్లిక ఆత్మశాంతి కోసం కొవ్వొత్తుల ప్రదర్శన

పాల్వంచ, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:




మహబూబాబాద్ జిల్లా తొర్రూరుకు చెందిన మర్రి ప్రవల్లిక ఆత్మహత్యకు నిరసనగా పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లో నివాళులర్పించి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు మాట్లాడుతూ... ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని, డీఎస్సీ గ్రూప్ 2 పరీక్షలు వాయిదా పడటంతో మనస్థాపానికి గురై హైదరాబాద్‌లో శిక్షణ పొందుతున్న ప్రవల్లిక ఉరేసుకొని చనిపోయిందని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ నిరసనలో తోట దేవీప్రసన్న, చాంద్‌పాషా, పెంకి శ్రీనివాసరావు, చారీ, ఎర్రంశెట్టి ముత్తయ్య, లోగాని మురళి, చంద్రగిరి సత్యనారాయణ, తుమ్మల శివారెడ్డి, కాపా శ్రీనివాసారావు, దేవీలాల్, సమ్మెట వెంకట అప్పారావు, ఇజ్జగాని రవిగౌడ్, జోషి, కొదురుపాక శ్రీరాములు, తాళ్లూరి సత్యనారాయణ, నడికోట నవీన్‌లు పాల్గొన్నారు.

## ఏఎన్ఎం భౌతికకాయానికి నివాళులు అర్పించిన డీఎం అండ్ హెచ్‌వో

చర్ల, ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఏఎన్ఎం సోడి కృష్ణవేణి భౌతికకాయానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జే.వీ ఎల్.శిరీష నివాళులు అర్పించారు. ఏఎన్ఎం కుటుంబసభ్యులను ఓదార్చారు. శిరీషతో పాటు ఎంసీహెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.చైతన్య, సత్యనారాయణపురం వైద్యాధికారి డా.దివ్యనయన, ఏ.వో మోహన్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు

చెన్నారావుపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త

బతుకమ్మ వేడుకలు మండలంలో శనివారం ఎంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ ఆచార సాంప్రదాయానికి ఆడపుచులకు అత్యంత ఇష్టమైన బతుకమ్మ వేడుకలు తొమ్మిది రోజులు కొనసాగనున్నాయి. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో వేడుకలు ప్రారంభమయ్యాయి. గ్రామాల్లోని యువతులు మహిళలు పిల్లలు సంప్రదాయబద్దంగా తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మతో సమీపంలోని ఆలయాల వద్దకు తరలివెళ్లారు. బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు. ఇందుకోసం ఆయా గ్రామాల్లో తగిన ఏర్పాట్లు చేపట్టారు.

## ఘనంగా బతుకమ్మ సంబురాలు

పాల్వంచ టౌన్, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణంలోని శాస్త్రీరోడ్‌లో ఉన్న దశావతారం గల శ్రీ సీతారామాలయంలో శనివారం రాత్రి బతుకమ్మ సంబురాలు ప్రారంభమయ్యాయి. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తీరొక్క పేలతో పేర్చిన బంగారు బతుకమ్మలను తెచ్చి ఆడిపాడి సందడి చేశారు. గుడి ప్రాంగణం చక్కని రకరకాల పూలతో పండుగ శోభను సంతరించుకుంది. వేద పండితులు గోపాలాచార్యులు అష్టోత్తరం పూజలు జరిపించారు. ఆలయ ఈవో రజనీకుమారి, ఆలయ మాజీ ధర్మకర్త, వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్‌ల సూచనల మేరకు ఆలయ సిబ్బంది మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ చలువాది రాజ్యలక్ష్మి, కంఠాల భారతి, తాటికొండ స్వప్న, మౌనిక, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



ఎంగిలి పూల బతుకమ్మ పండుగ సందర్భంగా శనివారం భద్రాచలం పట్టణంలోని రెవెన్యూ కాలనీ,తాతగుడి సెంటర్, మెడికల్ కాలనీ, పలు చోట్ల ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అందులో భాగంగా మహిళలు తీరొక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చి కోలాటాలతో నృత్యాలతో తెలంగాణ సాంప్రదాయ బద్దంగా ఎంగిలిపూల బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు, పిల్లల ఆటపాటలు ఆకర్షణీయంగా నిలిచాయి. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## నేడు ఐఎన్‌టియుసి సమావేశం

కోల్‌బెల్ట్, అక్టోబర్14, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని ఐఎన్‌టియుసి కార్యాలయంలో ఆదివారం సాయంత్రం 4 గంటలకు బ్రాంచీ కమిటీ సమావేశం నిర్వహించటం జరుగుతుందని బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంకు ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ, బ్రాంచీ కమిటీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# బీఎస్పీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

## - బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రాకామేష్



కొత్తగూడెం, అక్టోబర్ 14 - (ప్రభాతవార్త): కొత్తగూడెం నియోజకవర్గంలో బీఎస్పీ గెలుపు కోసం ప్రతీ ఒక్క నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ పిలుపునిచ్చారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అధికార పార్టీలోని వర్గ విభేదాలు, కాంగ్రెస్‌లోని కుమ్ములాటలు, కమ్యూనిస్టులు ఒంటరిగా పోటీ చేసే సత్తా లేక పొత్తుల కోసం పడుతున్న ఆరాటం ఇవన్నీ ప్రజలకు వివరించాలని అన్నారు. నాలుగున్నర ఏండ్లుగా అధికార పార్టీ ఎమ్మెల్యే, ఆయన తనయుడు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అనుచరులు చేస్తున్న భూ కబ్జాలు, అవినీతి, అరాచకాలపై నిరంతరం ప్రజల కోసం పోరాడుతున్న తనకు రానున్న ఎన్నికల్లో పట్టం కట్టాలని కోరారు. కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఒక్కసారి బీఎస్పీకి అవకాశం ఇవ్వాలని, ప్రజా జీవితంలో అనేక ఒత్తిడిలను తట్టుకొని నిత్యం ప్రజా పోరాటాలు చేస్తున్న తనకు ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, శనిగరపు నిరంజన్‌కుమార్, అల్లకొండ శరత్‌లు పాల్గొన్నారు.




# ప్రవళికది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే



కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 14 - (ప్రభాతవార్త): రాష్ట్రంలో హైదరాబాద్ నగరం అశోక్‌నగర్‌లో గ్రూప్2 అభ్యర్థి ప్రవళిక ఆత్మహత్యపై కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నామోదర్ నాయక్ ఆంగోత్ స్పందించారు. ప్రవళిక మరణం బాధాకరమని, ఆమెది ఆత్మహత్య కాదని, ప్రభుత్వ హత్యేనని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసి యువత ఉద్యోగ ఆశలను చిదిమి వేస్తున్నాయని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే టీఎస్‌పీఎస్‌ను ప్రక్షాళన చేసి యూపీఎస్సీ జాబ్ క్యాలెండర్‌ను కాంగ్రెస్ పార్టీ రూపొందిస్తుందని, సంవత్సరంలోగా 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తీరుస్తామన్నారు. ఒక రెండు నెలలు ఓపిక పట్టండి మీ ఉద్యోగాలు ఎటూ పోవని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తొందరపడి ఆత్మహత్యలు చేసుకొని కన్నతల్లి తండ్రులను దిక్కులేని వారిగా చేయకండని, రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంతో మీ కష్టాలన్నీ తీరుతాయని అన్నారు.

# రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

## - చుంచుపల్లి సీఐ పెద్దన్నకుమార్



చుంచుపల్లి, అక్టోబర్ 14 - (ప్రభాతవార్త): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఎవరైనా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని చుంచుపల్లి సీఐ పెద్దన్నకుమార్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాజిక మాధ్యమాల్లో, వ్యక్తిగత దూషణకు దిగడం, వార్నింగ్ ఇవ్వడం, అంతర్గత వివరాలు గురించి అనవసర పోస్టులు, కామెంట్స్, సోషల్ మీడియాలో పెట్టవద్దని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని పోలీసులు నిరంతరం గమనిస్తునతనే ఉంటారని అన్నారు. అలాంటి వారిపై చట్టప్రకారం కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాట్సాప్ గ్రూప్ మెయింటైన్ చేస్తున్న అడ్మిన్‌లే బాధ్యత వహించాలని, సమాజంలోని వ్యక్తులపై, సంస్థలపై కానీ తప్పుడు, రెచ్చగొట్టే ఆరోపణలు చేసినా, అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టవద్దన్నారు.

# నోటుకి ఓటు సమాజానికి చేటు అనే సినిమా షూటింగ్ ప్రారంభం



పాల్వంచ టౌన్, అక్టోబర్ 14 - (ప్రభాతవార్త): నోటుకి ఓటు సమాజానికి చేటు అనే సినిమాను శ్రీమతి ఆర్ట్ క్రియేటివ్స్ పతాకంపై మహర్షి బ్రదర్స్ సమర్పణలో సాధనాల రాజమణి నిర్మిస్తున్న సామాజిక స్పృహప్రధానాంశంగా చిత్ర నిర్మాణం పాల్వంచ పరిసర ప్రాంతాల్లో శరవేగంగా జరుగుతుంది. ఈ చిత్రంలో ఓటు యొక్క ప్రాధాననయతను వివరించడం జరుగుతుందని వివరించారు. ఈ చిత్రంలో ప్రధాన పాత్ర ధారులుగా కే. బాలసాని, రాఘవ, డాక్టర్ టీవీ రాయ్, ఈ చిత్ర కథా నాయకుడిగా నజీర్, కథానాయికగా బి.మధు నటిస్తున్నారు. ఇతర పాత్రల్లో వరలక్ష్మీ, నాగమణి, లక్ష్మీబాయి, ఇతర నటి నటులు నటిస్తున్నారని తెలిపారు.

# కొల్లుపద్మ ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 14 - (ప్రభాతవార్త):



జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు, శ్రీనగర్‌కాలనీ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఎంగిలిపూల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. మహిళలందరూ ఒకచోట చేరి పూలకు పూజలు చేశారు. బతుకమ్మ ... బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ ఆడిపాడారు. ఈ వేడుకల్లో పావని, నాగమణి, కుమారి, రేణుక, నీరజ, లావణ్య, ఉమ, సునీత, పద్మ, వసంత, మాధురి, విజయలక్ష్మీ, శైలజ, జయ, గగన, నందిని, హరిణి, జ్యోతి, లక్ష్మీ, సీతమ్మ, రజిని, రాధిక, మమత, సరళ, శారద పాల్గొన్నారు.

# జనహిత ప్రాంగణంలో బతుకమ్మ సంబురాలు

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 14 - (ప్రభాతవార్త):



మండలంలోని శ్రీనగర్‌కాలనీలో ఉన్న జనహిత కార్యాలయం ప్రాంగణంలో డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు సూచనల మేరకు సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు. స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆడిపాడారు.



# జీసీసీ బిల్లుల జమపై విచారణ జరిపించాలి



పాల్వంచ రూరల్, అక్టోబర్ 14 - (ప్రభాతవార్త): పాల్వంచ మండలం ఉల్వనూరు ఏజీహెచ్ఎస్ ఆశ్రమ పాఠశాలకు చెందిన జీసీసీ బిల్లులపై జీసీసీలో తీసుకున్న సరుకులకు పెండింగ్ బిల్లులకు గాను జీసీసీ ఖాతాలో జమ చేయకుండా బిల్లులు పొందిన ఉల్వనూరు ఆశ్రమ బాలికల పాఠశాల హెచ్ఎంపై ఆరోపణలు వినిపిస్తున్న నేపధ్యంలో సమగ్ర విచారణ జరిపించాలని గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ, మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్తవరపు జానకీరాములు డిమాండ్ చేశారు. ఈ విషయంపై పాల్వంచ జీసీసీ అధికారిని వివరణ కోరగా... సరుకులకు క్యాష్ రూపంలో చెల్లించుటకు వసూలుబాటు లేనందున బ్యాంకు డీడీల రూపంలో జీసీసీకి జమ చేసినట్లుగా చూపించాల్సి ఉంటుందని, కానీ జీసీసీకి ఎటువంటి రూపంలో కూడా జమ కానీ బిల్లులపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

# చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

పాల్వంచ క్రైం, అక్టోబర్ 14 - (ప్రభాతవార్త): పాల్వంచ దమ్మపేట సెంటర్‌లో గుర్తు తెలియని వ్యక్తి (45) శనివారం మధ్యాహ్నం స్పృహ కోల్పోవడంతో స్థానికులు గమనించి 108 అంబులెన్స్‌కు కాల్ చేసి సమాచారం ఇచ్చారు. అంబులెన్స్‌లో అతన్ని పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎత్తు సుమారు 5.12 సెంటీమీటర్లు, బూడిదరంగు మీద ఎర్ర గళ్ల చొక్కా, నల్లని ప్యాంట్ ధరించి ఉన్నాడని, కుడిచేతిపై సుగుణ, నాని, తిమోతి అని పచ్చబొట్లు కలదని, సదరు వ్యక్తిని గుర్తు ఎవరైనా తెలిసినచో పాల్వంచ పోలీసులను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

పాల్వంచ రూరల్, అక్టోబర్ 14 - (ప్రభాతవార్త): మండలంలోని సూరారం గ్రామంలో క్రీడా స్థలం కేటాయించి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. దసరా పండుగ సందర్భంగా నిర్వహించి ఈ కార్యక్రమం వారం రోజులుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ నాయకుడు జాలె జానకీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, తుమ్మల శివారెడ్డి, పాండురంగాపురం సర్పంచ్ బొబ్బల జీవన్‌రెడ్డి, సోమ వెంకటరెడ్డి, డిష్ నాగేశ్వరరావు, కూరాకుల వెంకన్న యాదవ్, భావ్‌సింగ్, దూదిమెట్ల హుస్సేన్, పిట్టల రామారావు, ముకుంద రెడ్డిలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలే పార్టీని గెలిపిస్తాయి

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 14 :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే పార్టీని గెలిపిస్తాయని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం అశోక్‌నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి 20 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరగా గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 30 మంది యువకులు ఇతర పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరగా వారిని పార్టీలోకి ప్రభుత్వ విప్ రేగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు, పినపాక నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాలిపారు.

## ఈ నెల 30, 31 తేదీల్లో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:**



విద్యార్థుల్లో దాగి ఉన్న కళలను వెలికి తీసి వారికి సంప్రదాయ కళల పట్ల అవగాహన కల్పించడం, ఈ కళల్లో వారి ప్రావీణ్యానికి సరైన గుర్తింపును అందించడం లక్ష్యంగా జాతీయ విద్యా పరిశోధనా, శిక్షణ సంస్థ ప్రతి ఏటా కళా ఉత్సవ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఈవో వెంకటేశ్వరచారి తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా స్థాయిలో ఈ నెల 30, 31 తేదీల్లో పోటీలను నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. గాత్ర సంగీతం (శాస్త్రీయం, జానపదం), శాస్త్రీయ నృత్యం, జానపద నృత్యం, వాద్య సంగీతం (రాగం, తాళం), విజువల్ ఆర్ట్స్ (2-డైమెన్షనల్, 3-డైమెన్షనల్), ఇండిజినస్ టాయస్ అండ్ గేమ్స్, డ్రామా (సోలో యాక్టింగ్) అనే పది అంశాల్లో ఉంటాయని చెప్పారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనపర్చిన వారిని రాష్ట్రస్థాయికి పంపిస్తామని, అక్కడ ప్రతిభ కనపర్చిన వారిని జాతీయ స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. మరింత సమాచారం కోసం ఈ కార్యక్రమ కో ఆర్డినేటర్ నాగరాజశేఖర్‌ను సంప్రదించాలని, ఈ నెల 28వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.



## మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే

**-భద్రాచలంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లంను గెలిపించండి**

**ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**భద్రాచలం, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ఆయన నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతున్నదని, రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. భద్రాచలం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు ఎన్నో ఏళ్ళ నుండి పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారని, అలాంటి వ్యక్తిని ప్రజలు ఎన్నికలలో గెలిపించుకుంటే ఎంతో లబ్ది చేకూరుతుందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేస్తామన్నారు. 60 ఏళ్ళ నుండి పాలనలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. భద్రాద్రి జిల్లాకు పక్కనే ఉన్న ఛత్తీస్‌ఘడ్ ఎలాంటి పథకాలు అమలు అవుతున్నాయో మన వద్ద అలాంటి పథకాలు అమలు అవుతున్నాయో ప్రజలకు తెలుసుకో వాలన్నారు. పంటలకు ఉచిత విద్యుత్ రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు దేశంలో మరెక్కడా లేవన్నారు. ప్రతిపక్షాలు అధికారంలోకి వచ్చేందుకు మోసపూరిత ప్రకటనలు చేస్తున్నా యని, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు పథకాలు వారంటీ లేనివని అన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, తెలంగాణ రాకముందు గ్రామాల పరిస్థితి ఎలా ఉందో వచ్చాక ఎలా ఉందో ప్రజలు గమనించాలని ఆయ న అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావును గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వెంకట్రావు గెలుపుతోనే సాధ్యమని పేర్కొన్నారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీ





**- పాల్వంచలో రూ.లక్ష నగదు సీజ్**

**- రెండు ఇసుక లారీలు పట్టివేత**

**పాల్వంచ క్రైం, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:** ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు జిల్లా సరిహద్దుతో పాటు అన్ని ప్రధాన కూడళ్లలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వచ్చిపోయే వాహనాలను విస్తృంగా తనిఖీ చేస్తున్నారు. డబ్బు, మద్యం, ఇతర సామాగ్రి అక్రమంగా తరలి పోకుండా ఉండేందుకు ఎక్కడికక్కడ కట్టడి చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం పాల్వంచ మండలం జగన్నాథపురం గ్రామం వద్ద పెద్దమ్మగుడి సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా లక్ష రూపాయలు నగదును సీజ్ చేసినట్లు రూరల్ ఎస్సై జంపాల కార్తీక్ తెలిపారు. అదే విధంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక ఇసుక లారీని, ఒక గ్రావెల్ లారీని తనిఖీ చేసి సరైన ఆధారాలు లేకపోవడంతో ఈ రెండు లారీలను సీజ్ చేసినట్లు ఎస్సై కార్తీక్ పేర్కొన్నారు. దీంతో పాటు పాల్వంచ పట్టణంలోని పాత పాల్వంచ మొర్రేడువాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు పట్టణ పోలీసులు వెల్లడించారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**కొత్తగూడెం, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:**



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం శాలెంరాజు అన్నారు. ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో కొత్తగూడెం శ్రీ ఇంక్లైన్ నివాసం సింగరేణి సెక్యూరిటీ గార్డు మేక పెద్దులు చంద్రకళ దంపతుల కుమార్తె గ్లోరీ ప్రశస్త అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా జీఎం కార్యాలయంలో ఆయన సదరు క్రీడాకారిణితో పాటు కోచ్ నిహారికలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాసంఘాల ప్రతినిధి కాశీహుస్సేన్, ఎస్ఎస్‌వో రమణారెడ్డి, ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, అధికారి మదన్‌మోహన్‌లు పాల్గొన్నారు.

## ధనవంతులకి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు ఇచ్చిన తహసిల్దార్‌లపై చర్యలు తీసుకోవాలి

**-మందా వెంకటేశ్వర్లు మాదిగ**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** తెలంగాణలో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాల్లో అన్ని అవకతవకలే డబ్బు, భూములు, భవంతులు, కార్లు ఉన్న ధనవంతులకు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు ఎలా వచ్చాయని మందా వెంకటేశ్వర్లు మాదిగా శనివారం ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని రకాల అర్హత కలిగిన నిరుద్యోగులు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు రాక పేద కుటుంబాలకు చెందిన దళిత గిరిజనులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వీటికి కారం ఎవరని ప్రశ్నించారు. ధనవంతులకు ఎటువంటి విచారణ లేకుండా తప్పుడు ధృవపత్రాలు ఇచ్చిన తహసిల్దార్లు, ప్రభుత్వ అధికారులదని అన్నారు. ఇదే ఆఖరి ఉద్యోగ అవకాశాలు అని కొందరు, మళ్ళీ ఇటువంటి ఉద్యోగం వస్తదో రాదో అని కొందరు, ఇలా వేలాది మంది పోలీస్ యాస్పిరెంట్లు రోడ్డున పడ్డారన్నారు. దినంతటికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, తెలంగాణ ప్రభుత్వం వెంటనే పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాలు నిలుపుదల చేయాలని, తప్పుడు ధృవపత్రాలు ఇచ్చిన వారిపై, తప్పుడు ధృవపత్రాలు ఇచ్చి పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు అర్హత పొందిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే పోలీస్ కానిస్టేబుల్ యాస్పిరెంట్ల తరపున న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

## దుమ్ముగూడెం పీహెచ్‌సీకు ప్లేట్‌సెల్స్ కౌంటర్ మిషన్ మంజూరు

**-డీఎం అండ్ హెచ్‌వో డా.శిరీష**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం పీహెచ్‌సీలోని ప్లేట్ సెల్స్ కౌంటర్ మిషన్‌ను మంజూరు చేసి రోగులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖా ధికారి డా.శిరీష తెలిపారు. శనివారం దుమ్ముగూడెం పీహెచ్‌సీని డిఎం అండ్ హెచ్‌వో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని రికార్డులను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు అందించే వైద్యసేవలు గురించి పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీకు వచ్చిన రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీ పరిధిలో ఉన్న గ్రామాల్లో నమోదు అవుతున్న జ్వరం కేసుల తీవ్రత గురించి వైద్యాధికారిణి అడిగి తెలుసుకున్నారు. దుమ్ముగూడెం పీహెచ్‌సీలో ప్లేట్ సెల్స్ కౌంటర్ మిషన్‌ను మంజూరు చేస్తున్నట్లు త్వరితగతిన పీహెచ్‌సీకు పంపించేలా చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. గర్భిణీ స్త్రీలకు, జ్వర పీడితులకు అందించే వైద్యసేవలు ఎటువంటి లోపాలు లేకుండా వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెటర్నటీ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం అధికారి డా.చైతన్య, అడ్మినిస్ట్రేషన్ అధికారి మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా పోలీసుల ముమ్మర తనిఖీలు

- సరిహద్దుల్లో, సమస్యాత్మక గ్రామాల్లో పెట్రోలింగ్
- ఫ్లయింగ్, స్క్వాడ్ బృందాలతో పటిష్ట చర్యలు
- తహసీల్దార్‌ల ఎదుట బైండోవర్ హాజరు
- భారీగా నగదు, మద్యం, గంజాయి



**రఘునాథపాలెం అక్టోబర్ 14, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ యంత్రాంగం 24గంటలు విధుల్లో ముమ్మరంగా నిమగ్నమయ్యారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కంటిమీద కునుకు లేకుండా తనిఖీలు ముమ్మరం చేశారు. విపక్ష, స్వపక్ష పార్టీలు అనే భేదం లేకుండా నిర్దేశించిన ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్‌పోస్టుల్లో డేగకన్ను పెట్టారు. ద్విచక్ర, నాలుగుచక్రాల వాహనాలు, ఆర్‌టిసి బస్సులు తదితర వాహనాలను సైతం చెక్‌పోస్టు వద్ద నిలిపివేసి సోదాలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఆకస్మిక తనిఖీలు వేగవంతం చేస్తూ చర్యలకు ఉపక్రమించారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఆయాప్రాంతాల పోలీసులు తదితర విభాగాల అధికారుల పర్యవేక్షణలో పటిష్ట చర్యలు నిర్వహిస్తున్నారు. పోలీసుల సోదాల్లోభారీగా నగదు, మద్యం, గంజాయిని సైతం స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ తనీఖీల్లో ఈ నెల 9వ తేదీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయిన నాటి నుంచి 14వ తేదీ శనివారం వరకు జరిపిన ఆకస్మిక తనిఖీల్లో పెద్ద మొత్తంలో పట్టుకున్న వాటిని సీజ్ చేశారు. నగదు స్వాధీనం చేసుకున్న సందర్భాల్లో ఎలాంటి ధృవీకరణ చూపకపోవడంతో రు. 1,00,02,040కోటి పై చిలుకు నోట్ల కట్టలను సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో 744, 475 లీటర్ల మద్యం బాటిళ్లను రు.4,79,759లక్షలు విలువ చేసే వాటిని సీజ్ చేయడం జరిగింది రోజువారీ తనిఖీల్లో 32,15 కేజీల ఎండు గంజాయి కూడా 8,69,000లక్షల వ్యయం కలిగిన ప్యాకెట్లను సీజ్ చేయనైనది. ఫైర్ క్రాకర్స్ కూడా పోలీసుల తనిఖీల్లో దొరకడంతో వాటి విలువ రు.1,40,300 సుమారుగా గుర్తించి వీటిని కూడా ఎన్నికల నిబంధన ప్రకారం సీజ్ చేశారు. నవంబర్ 30వ తేదీన జరగనున్న ఎన్నికలకు సంబందించి పోలీసులు ఈ తనిఖీలను మరింత కట్టుదిట్టం చేశారు. జిల్లాలోని అన్ని సర్కిల్స్. పోలీస్‌స్టేషన్ల పరిధిలోని రూపొందించిన రూట్‌మ్యాప్‌ను సరిహద్దుల చెక్‌పోస్టల్లో అనుమానిత కలిగిన ఎలాంటి వాహనాలను కూడా విడిచిపెట్టకుండా



భారీ వాహనాలకు టార్పాలిన్ కప్పివున్న వాహనాలను సైతం తనిఖీలు చేశారు. పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ ను ముమ్మరం చేసి బ్రీత్‌ఎనలైజర్ తో తనిఖీ చేశారు. ఇదిలావుండగా పోలీస్ విభాగాల్లో ఎన్నికల విధుల్లో నియమితులైన అధికారులు సిబ్బంది సైతం గ్రామాలు, మండలాలు, పట్టణాలు, మున్సిపాలిటీలతో పాటు, హైవేల్లో కూడా పెట్రోలింగ్ నిరంతరం ఉంటుందని జిల్లా పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్ స్పష్టం చేశారు.




## రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపిక

### అధ్యక్షులు మందుల వెంకటేశ్వర్లు

**ఖమ్మం,అక్టోబర్ 14, ప్రభాతవార్త ః**



ఖమ్మంలోని స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వ హించిన జూనియర్ అథ్లె టిక్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికలను జిల్లా అథ్లేటిక్స్ అసోసియేషన్ అధ్య క్షులు మందుల వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ ఎంపికలలో అత్యంత ప్రతిభ చూపిన క్రీడాకారులను ఈ నెల 25,26వ తేదీలలో సూర్యాపేటలో ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీలలో నిర్వహించు రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లేటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాలొంటారని తెలిపారు. ఈ ఎంపికలలో రాష్ట్ర అథ్లేటిక్స్ చీఫ్ కోచ్ మహమ్మద్ గౌస్, జిల్లా అథ్లేటికస్స అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహామ్మద్ షఫిక్ అహ్మద్, కోశాధికారి సుధాకర్, నక్క వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, రవి, వెంకట్రావు, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**- ఎంపికైన క్రీడాకారులు**

మనుశ్రీ, వైశాలి, బిందుశ్రీ, మైథిలి, బిందు, నవ్యశ్రీ, జి నిష్మిత, కె శ్రావణి, ఆర్ ఉమామహేశ్వరి, బి కృష్ణవేణి (ఉప్పలచలక), బి బిందు, నందిని, డి సింధుప్రియ కల్లూరు పి గోపిచంద్, డి వివేక్‌చంద్ర, ఆర్ నరేందర్, కె ధనుంజయ్, దర్గా, కె మస్తాన్, ఎస్‌కె మస్తాన్, ఎస్‌కె ముబీన్, ఎస్‌కె అల్తాఫ్, ఎ వీరేందర్, బి రాజీవ్, బి విక్రమ్, సాయివర్ధన్ బాబు, బి బాలు, కె సురేస్, పి వంశీలు ఎంపిక అయ్యారు.



## అంగరంగ వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ప్రతి సంవత్సరం బుతకమ్మ పండులను బంధువులు, మిత్రులతో కలిసి చాలా ఘనంగా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు ఎంతో సంప్రదాయ బద్ధంగా నిర్వహించుకోవడం అనవాయితీగా వస్తుంది. ప్రతి పండుగకు పూలతో మనం భగవంతుని పూజిస్తామని, కాని పూలనే ఇక్కడ బతుకమ్మగా చేసి పూజించేటువంటి ఒక మంచి సాంప్రదాయమైన పండుగ బతుకమ్మ అని, ప్రపంచంలో మన తెలంగాణలోనే ఉందని మహిళ భక్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిమ్మతోట ముస్తఫానగర్‌లోని ప్రజలు ఎంగిలి బతుకమ్మ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, దుర్గ, నాగమణి, అనసూర్య, మాధవి, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలు



### సంబరాల్లో పాల్గొన్న ఎంపి రవిచంద్ర

**ప్రభాతవార్త ఖమ్మం అక్టోబర్ 14, :**



తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ప్రతిఏటా బతుకమ్మ పండగను సాంప్రదాయబద్ధంగా ఆనావాయితీగా జరుపుకుంటున్నారు. ఈ ఏడాది కూడా శనివారం తొలిరోజు అంగరంగ వైభవంగా మహిళలు పూలతో బతుకమ్మను పేర్చి ఆడిపాడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో...అంటూ ఆడుతూ పాడుతూ ఘనంగా జరుపుకున్నారు. గ్రామ గ్రామాన ప్రతిఇంటా మహిళలు ఎంగిలిపువ్వు బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు పూలతో గౌరీదేవిని పూజిస్తూ బతుకమ్మ పండగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ చుట్టూ మహిళా బృందం కోలాట నృత్యాలతో సందడి చేశారు. ఆడపిల్లను గౌరవిద్దాం, ఎదగనిద్దాం, పూజిద్దాం, బతకనిద్దా నినాదాలతో కూడిన మహిళలు సాంప్రదాయరీతిలో అత్యంత భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పూజించారు. ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాల్లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, విజయలక్ష్మి దంపతులు ఆంజనేయస్వామి దేవాలయంలో మహిళలతో కలిసి బతుకమ్మ పండగలో పాల్గొన్నారు. సంబరాల్లో పెద్దఎత్తున తరలివచ్చిన మహిళలు, చిన్నారులు ప్రజాప్రతినిధులతో కలిసి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విజయనగర్ కాలనీ షిర్డీసాయి బాబామందిరంలో కూడా బతుకమ్మలతో వచ్చిన మహిళలు ఉత్సాహపూరిత వాతావరణంలో తొలిరోజు బతుకమ్మను ప్రశాంతంగా జరుపుకోవడం జరిగింది. సాయంత్రం నుండి రాత్రి వరకు ఎక్కడ చూసిన బతుకమ్మలతో ఆయా ప్రాంతాల్లో మహిళలు, చిన్నారులు ప్రజాప్రతినిధులు సందడి చేశారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లాలో మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్యపై అగ్రకుల దురహంకారంతో అనుచిత వ్యాఖ్యలు చేశారని, దానికి నిరసనగా ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్‌లో జిల్లా మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. మాజీ పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ సభ్యుడు, మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొన్నాల లక్ష్మయ్యపై కన్నెసిన రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు. రేవంత్ రెడ్డి తక్షణమే పొన్నాల లక్ష్మయ్యకు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో రేవంత్‌రెడ్డి ఎక్కడికి వెళ్లిన అడ్డుకుంటామని, రానున్న ఎన్నికల్లో మున్నూరు కాపుల సత్తా చూపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు, జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, రాష్ట్ర మున్నూరుకపాపు సంఘం కన్వీనర్ పుట్టం పురుషోత్తం, ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, జాబిశెట్టి శ్రీనివాసరావు, రాపర్తి శరత్, పొన్నం వెంకటేశ్వరావు, పారా ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.




# మండలంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

అశ్వాపురం,అక్టోబర్14,ప్రభాతవార్త. మండలంలో శనివారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిదిరోజుల పాటు జరుపుకునే బతుకమ్మలను ఒక్కోరోజు ఒక్కో పేరుతో పిలుస్తారు. రెండోరోజు అటుకుల బతుకమ్మగా, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మగా, నాల్గవరోజు నాన బియ్యం బతుకమ్మగా, ఐదోరోజు అట్ల బతుకమ్మగా, ఆరోరోజు అలిగిన బతుకమ్మగా(ఆ రోజు బతుకమ్మను పేర్చరు)ఏడోరోజు వేపకాయల బతుకమ్మగా, ఎనిమిదవరోజు వెన్నముద్దల బతుకమ్మగా, తొమ్మిదవరోజు సద్దుల బతుకమ్మగా (పెద్ద బతుకమ్మ) పిలుస్తారు. ఆ రోజు బతుకమ్మలను పెద్దగా పేర్చి ఆటపాటలతో ఆడిపాడి చెరువులో



నిమజ్జనం చేస్తారు. మండలంలోని మొండి కుంట, మల్లెలమడుగు, రామచంద్రాపురం, ఆనందాపురం, సీతారామపురం, బీజీ కొత్తూరు, గొల్లగూడెం, జగ్గారం, మిట్టగూడెం గ్రామాల మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి సాయంత్రం వేళ మహిళలంతా బతుకమ్మ ఉయ్యాల పాటలతో కోలాటం నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు.

## మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా కురం వీరన్న

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 14 :



మణుగూరు మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కురం వీరన్నను నియమిస్తూ ఆ పార్టీ జాతీయ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి బి.రమేష్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ దనసరి సూర్యలు శనివారం ఉత్తర్వులు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వీరన్న మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

-మాజీ ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 14 :



అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని, కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మండలంలోని విజయనగరం, తిర్లాపురం, బెస్తగూడెం, పెద్దిపల్లి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించి 6 గ్యారంటీ పథకాలు ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో 50 మంది చేరిక

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 14 :

మణుగూరు ఏరియా పీకే ఓసీ-2 బ్లాస్టింగ్ సెక్షన్‌లో పని చేస్తున్న 50 మంది కార్మికులు శనివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన అందరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కేవీ రావు, పుచ్చకాయల శంకర్, టీవీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్పీ ముస్లీం మైనార్టీ విభాగం కమిటీ నియామకం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 14 :

పినపాక నియోజకవర్గం బీఎస్పీ ముస్లీం మైనార్టీ అధ్యక్షులుగా షేక్ మహ్మద్ రఫిక్, మణుగూరు మండల ముస్లీం మైనార్టీ విభాగం బీఎస్పీ అధ్యక్షులుగా షేక్ నవాబ్‌లను నియమించినట్లు ఆ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి అలెం కోటి, జిల్లా ఇంచార్జి నల్లగట్ల రఘులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల జనరల్ సెక్రటరీగా షేక్ రషీద్‌ను నియమించినట్లు ప్రకటనలో తెలిపారు.

## ప్రగతిశీల మహిళాసంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

అశ్వాపురం,అక్టోబర్14,ప్రభాతవార్త.




ప్రగతిశీల మహిళా సంఘం భద్రాచలం డివిజన్ మహాసభ గురువారం మండలకేంద్రంలో నిర్వహించారు. మహాసభలో నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షురాలిగా పెదగోని ఆదిలక్ష్మి, అధ్యక్షురాలిగా కోరెం రాధ, ఉపాధ్యక్షులుగా కణతాల ధనలక్ష్మి కుర్సం సుజాత సాధనపల్లి కుమారి, ప్రధాన కార్యదర్శిగా సున్నం భూలక్ష్మి, సహాయ కార్యదర్శులుగా రావర్తి లక్ష్మి, బండ్ల కమలమ్మ, బుర్ర సంధ్య, కోశాధికారిగా కప్పల సూర్యకాంత, కార్యవర్గసభ్యులుగా పర్శిక వెంకటరమణ, తెల్లం బతుకమ్మ, కణితి వెంకటమ్మ, మడివి స్వరూప, మర్ల కృపారాణి, గలిగే నర్సమ్మ, సోడె అచ్చమ్మ, విజయలక్ష్మి, బిల్లా చంద్రకళ, పుట్టి వెంకటనర్సమ్మ, మోతుకూరి అంజలి, లతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా చందా వరప్రసాద్

పినపాక, అక్టోబర్ 14, ప్రభాతవార్త

యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా చందా వరప్రసాద్‌ను నియమించినట్లు యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దనసరి సూర్య, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం ప్రకటించారు. కాంగ్రెస్ యువజన సంఘం మండల అధ్యక్ష నియామక పత్రాన్ని మణుగూరులో వరప్రసాద్‌కు అందజేశారు. నూతన యువజన అధ్యక్షుడు చందా వరప్రసాద్ మాట్లాడుతూ పినపాక యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా తనను గుర్తించి నియమించినందుకు రాష్ట్ర యువజన అధ్యక్షులు శివసేన రెడ్డి, కార్యదర్శి సూర్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం ఆధ్వర్యంలో కృషి చేస్తామని అన్నారు.



## 6 గ్యారెంటీలతో ఇంటింటికి ప్రచారం

నెల్లికుదురు, అక్టోబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని జామతండాలో కాంగ్రెస్ పార్టీ తక్కుగూడలో ప్రకటించిన 6 గ్యారెంటీలతో కూడిన పథకాలను వివరిస్తూ తండా వాసులకు అవగాహన కలిగించినట్లు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.....స్థానిక మహబూబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థిగా బరిలో నిలువబోతున్న స్నేహశీలి, మృదు స్వభావుడు, వైద్య వృత్తిలో పేదలకు ఆదుకుంటూ హక్కును చేర్చుకుంటున్న డాక్టర్ మురళినాయక్ చేతి గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పథకాలను వివరిస్తు తండా ప్రజలకు అవగాహన కలిగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తండా వాసులు, పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడంబా స్థావరాలపై పోలీసుల దాడి : ఎస్సై క్రాంతికిరణ్

నెల్లికుదురు,అక్టోబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని టీక్యతండా శివారులో పోలీసుల ఆధ్వర్యంలో గుడంబా స్థావరంపై దాడిని జరిపి ఓ మహిళపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....మండలంలోని టీక్యతండకు చెందిన గుగులోతు మంగమ్మ వద్ద 50లీటర్ల నాటుసారా, 80లీటర్ల బెల్లం పానకం పట్టుకుని ధ్వంసం చేయడంతో పాటు ఆమెపై కేసునమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు యాకస్వామి, శ్రీనివాస్, రఘుమోహన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రవళిక ఆత్మహత్య ప్రభుత్వ హత్యే

ఇనుగుర్తి,అక్టోబర్ 14, ప్రభాతవార్త

ప్రవళిక ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యయేనని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కూరెల్లి సతీష్ అన్నారు. శనివారం ఈ మేరకు జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు బైరు అశోక్, మండల అధ్యక్షులు సతీష్ ఆధ్వర్యంలో మృతురాలు ప్రవళికకు శ్రద్ధాంజలి ఘటించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎన్నికలపై ఉన్న శ్రద్ధ నిరుద్యోగుల జీవితాలపై లేదన్నారు. టీఎస్‌పిఎస్‌సిలో జరుగుతున్న అవకతవకల వలన పరీక్షలు రాసి తనకు ఉద్యోగం వస్తుందని ఆశిస్తున్న సమయంలో గ్రూప్..1, గ్రూప్..2 పరీక్షలను రద్దు చేయడంతోపాటు గ్రూప్..4పరీక్షలకు సంబందించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో నిరుద్యోగులు ఆందోళనలకు గురౌతున్నారన్నారు. ప్రభుత్వ మోసపూరితమైన పాలనతోనే ఈలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా సంయుక్త కార్యదర్శి కాలేరు శివాజీ, కిసాన్‌సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టం మహేందర్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇస్లావత్ చందు, బ్లాక్ కాంగ్రెస్ సభ్యులు వడాల కుమార్, జిల్లా నాయకులు బాబురావు, ఇనుగుర్తి పట్టణ ఉపాధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, వెంకన్న, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఎంగిలిపూల బతుకమ్మ

ఇల్లందు,అర్బన్ అక్టోబర్14, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర పండుగైన బతుకమ్మ వేడుకలు శనివారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజుల ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమగు ఈ వేడుకలు తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగ సాగుతాయి. ఈ పండగ కోసం ఎక్కడెక్కడో ఉన్న ఆడపడుచులఆటపాటలతో, ఉత్సాహంగ, ఉల్లాసంగ జరిగే ఈ పండగ కోసం సుదూర ప్రాంతాల్లో అత్తగారి ఇంట్లో ఉండే ఆడపడుచులు పుట్టింటికి, విద్య కోసం హాస్టల్స్‌లో ఉండే అక్కచెల్లెలు బతుకమ్మ సెలవుల్లో ఇంటికి చేరుకొని రంగురంగుల పులతో బతుకమ్మలను పేర్చుకొని





ఆటపాటలలో ఉత్సాహంగ, ఉల్లాసంగ గడుతారు. ఇదిఇలా ఉండగ పలు ప్రాంతాల్లో ఈ వేడుకల నిర్వహణ కోసం స్థానిక ప్రజాప్రతి నిధులు ప్రత్యేక ఏర్పాటు చేసారు. సౌండ్ బాక్సులను ఏర్పాటుచేసి బతుకమ్మ పాటలతో అలరింప



చేశారు. పట్టంలో 2వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి తన వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ప్రాంగణం వద్దకు బతుకమ్మను తీసుకొని వచ్చి ఆటపాటలతో అలరించారు. 23 వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవీందర్ 24 ఏరియా సెంటర్‌లో ఎంగిలిపూల బతుకమ్మ కోసం ప్రత్యేక ఏర్పాటు చేశారు. అదే విధంగ చివరి రోజుల సద్దుల బతుకమ్మ సందర్భంగ చక్కటి ఆకర్షనీయమైన బతుకమ్మలకు బహుమతులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.




# పోలీస్ ఉద్యోగం సాధించిన యువతకు సన్మానం



గుండాల, అక్టోబరు 14 ప్రభాతవార్త : మండలంలో ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కానిస్టేబుల్ పరీక్షా ఫలితాల్లో ఉద్యోగం సాధించిన యువతను మండలంలోని యాపలగడ్డ గ్రామానికి చెందిన సివిల్ విద్యార్థి పాయం సుధాకర్ శనివారం శాలువాకప్పి ఘణంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పూనెం సునీల్, గుండెబోయిన రాకేశ్, ఇర్ప కల్పనలు ఉద్యోగాలు సాధించడం శుభపరిణామమన్నారు. ఇంతటితో ఆగకుండా ఉన్నతస్థాయి ఉద్యోగాలకు ఇప్పటి నుండే ప్రయత్నాలు మొదలుపెట్టి ఉన్నత శిఖరాలను అవరోధించి కన్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామస్తులకు మంచి పేరు తెచ్చిపెట్టాలని ప్రోత్సహించారు. ఉద్యోగాలు సాధించిన వీరిని పలువురు యువత ఆదర్శంగా తీసుకొని ఉద్యోగాలు సాధించాలని సూచించారు. గుండాల గ్రామపంచాయితీ కార్మికుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాలు కోల్పోయిన ఈసం గోవయ్య కుటుంబాన్ని ఓదార్చి ఆర్థికసహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో బబ్బులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చిలో తెగుళ్ళపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన

రైతులు,కూలీలతో కలిసి సాగు పనులు చేసిన ఏవో తారాదేవి



కామేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త: కామేపల్లి మండలం జాస్తిపల్లి, కొండాయిగూడెం రెవిన్యూ గ్రామాలలో ఏవో బి.తారాదేవి శనివారం విస్తృతంగా క్షేత్ర పర్యటనలు చేసి రైతులకు మిర్చి పంటలో వచ్చే తెగుళ్ళపై పలు సూచనలు చేశారు. మిరప పెరుగుదల దశ నుంచి పూత పూసే దశలో ఉంది. మిరపలో బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు సోకిన మొక్కల మీద గోదమరంగు మచ్చలు ఏర్పడి, క్రమేపి అవి పెద్దవూ జిగురు లాంటి పదార్దాల టీగ్రేజుర్దం



ప్రవించబడి, నల్ల లాంటి పొడ ఏర్పడి, ఆకులు పండు బారిగా రాలిపోతాయి. గమనించినట్లయితే నివారణకు కాపర్ ఆక్సీ కోప్లోసైక్లిన్ 1గ్రా. 10లీటర్ల నీటికి కలిపి 10రైడ్, 30గ్రా.+స్ట్రె ప్ట్రోప్టో 15రోజుల వ్యవధిలో 2సార్లు పిచికారి చేసుకోవాలి. మిర్చిలో తెల్లనల్లి (కిందముడత) ఆకుల నుండి రసం పీల్చడం వలన ఆకుల ముదురు ఆకుపచ్చరంగులోకి మారి క్రిందికి ముడుచుకొని ఆకులు గిడసబారి ఆకుల కాడలు పొడవుగా సాగి పెళుసుగా మారి చివరికి రాలిపోతాయి. ఒకవేళ గమనించినట్లయితే నివారణకు స్ప్రై రోమెసిపెన్ 1మి.లీ లేదా ఇథియాన్ (50శాతం ఇసి) 3మి.లీ లేదా ప్రోపార్గైట్ 2.5ర్లమిలీ లేదా క్లోరిపెన్ ఫైర్ 2మి.లీ లేదా ఫెనాజాక్విన్ 2యు మిలీ లేదా ఢైఫెన్తయురాన్ 1.5గ్రాము. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నల్లమోతు యాకూబ్, లక్ష్మీ, తూము శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం నాయకుల బైండోవర్

కామేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త: కామేపల్లిలో సీపీఎం మండల నాయకులను ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ సారథ్యంలో పోలీసులు శనివారం బైండోవర్ చేశారు. రానున్న ఎన్నికల సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందు జాగ్రత్త చర్యగా బైడవర్ చేసి తహశీల్దార్ ఎదుట హాజరు పర్చారు. బైండోవర్ చేసిన వారిలో సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, వింజం నాగభూషణం, బాధావత్ శ్రీను, అంబటి శ్రీనివాస్‌రెడ్డి, కె.కృష్ణమూర్తి, వై.శాంతయ్య, ఆరెం లక్ష్మీ, ఉప్పతల వెంకన్న, అంజయ్య, నర్సిరెడ్డితోపాటు మండల కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు ఉన్నారు.

# హరిప్రియకు డిపాజిట్ దక్కకుండా ఓడిస్తాం : మాదిగ జేఏసీ

ఇల్లందు,అర్బన్,అక్టోబర్14, ప్రభాతవార్త: దళితలకు దళిత బంధు ఇస్తామని ఆరు నెలలుగా వారి క్యాంపు కార్యాలయానికి తిప్పుకున్న ఎమ్మెల్యే హరిప్రియకు దళితులు రాబోవు ఎన్నికల్లోడిపాజిట్ దక్కకుండా చేస్తామని మాదిగ జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల శ్రీనువాస్ హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ, దళితబంధు ఇస్తామంటు పేర్లు సేకరించి వారు నిర్వహించే ప్రతి



సమావేశానికి పిలిపించుకొని రాని వాళ్ళ పేర్లను తొలగిస్తామంటు బెదిరించిన హరిప్రియ, అమెభర్త హరిసింగ్, వారి అనుచరగణం నేడు దళితులకు ఏం సమాధానం చెబుతారో చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి తెలంగాణ ఏర్పడితే మొదటి సీఎందళితుడై అని మోసం చేస్తే ఇల్లందు ఎమ్మెల్యే దళితులకు దళిత బంధు ఇప్పిస్తామని నయవంచన చేశారన్నారు. నియోజవర్గం మొత్తం తిరుగుతు హరిప్రియకు వ్యతిరేకంగ ఓటు వేయాలని ప్రచారంచ చేయటంతో పాటు దళితులందరు ఇందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.

# ప్రవళిక ఆత్మశాంతి కోసం కొవ్వొత్తుల ప్రదర్శన



ఇల్లందు,అర్బన్,అక్టోబర్14, ప్రభాతవార్త: ప్రవళిక ఆత్మకు శాంతి చేకూరాలని విద్యార్థి సంఘాలు, టీపీటీఎఫ్ ఇతర సంఘాల అధ్వర్యంలో శనివారం రాత్రి పట్టణంలో కొవ్వొత్తు ప్రదర్శనచేసి నివాళిలర్పించారు. ఈ సందర్భంగ ఉపాధ్యాయుడు గుమ్మడి సమ్మయ్య, ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు నాయకులు పృధ్వీ, ఏఐఎస్ఎఫ్ హరీస్‌గౌడ్, నిరుద్యోగ యువత ప్రాణాలతో ప్రభుత్వం అడుకుంటుంద న్నారు. ప్రవళిక కుటుంబాన్ని అన్నివిధా అదుకోవాలని, వారిక కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వలని డిమాండ్ చేశారు.

# కన్నుల పండువగా బతుకమ్మ వేడుకలు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: పట్టణంలో బతుకమ్మవేడులకను పండువగా మహిళలు జరుపుకున్నారు. శనివారం బతుకమ్మ వేడుకలు ప్రారంభంలో ప్రతి వార్డులో బతుకమ్మ ల కోలాహలంతో మహిళలు ఆనందంగా ఆటపాటలతో సంతోషంగా గడిపారు. తెలంగాణ సాంప్రదాయ నృత్యాలతో ఆటాపాటలతో మహిళు బతుకమ్మల



పర్వదినం పురస్కరించుకుని వేడుకలా గడిపారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహిం చారు. మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావుతో పాటు పాలకవర్గంలో బతుకమ్మ పండుగ వేళ మహిళలకు శుభాకాంక్షలను తెలయజేశారు.

# ప్రవళిక ఆత్మహత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలి




ఇల్లందు,అర్బన్,అక్టోబర్14,ప్రభాతవార్త: నిరుద్యోగ యువతి ప్రవళిక ఆత్మహత్యకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఎఐఎస్ఎఫ్ అధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భగ సంఘం రాష్ట్ర సమితి సభ్యుడు హరీష్‌గౌడ్ మాట్లాడుతూ, పాలక బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుందన్నారు. ఎంతో కష్టపడి చదుకున్నవిద్యార్థులు పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురు చూస్తున్న క్రమంలో అవకతవకలు బయటికి వచ్చి ఏకంగ పరీక్షలనే రద్దు చేసే పరిస్థితిక రావటంతోఏళ్ళ తరబడి ఉద్యోగాల కోసం కష్టపడి ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగలకు తెలంగాణ ప్రభుత్వం నిరాశే మిగిల్చిందన్నారు. దీంతో నిరుద్యోగులకు ఆత్మహత్యలకు పాలపడుతున్నట్లు ఆరోపించారు. తనకు ఇక ఉద్యోగం రాదని భావించిన ప్రవళిక ఆత్మహత్యకు పల్పడాలిసి వచ్చిందన్నారు. దీనికి ప్రభుత్వం బాధ్యత వహించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, రూ. 25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇదిఇలా ఉండగ ప్రవళిక సంగటన పైనిరసన వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులపై పోలీసులు లాఠీ చార్జీ చేయటాన్ని తీవ్రంగ ఖండించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణఅధ్యక్షుడు విష్ణు, సాయి ప్రవీణ్, వెంకటేష్, కళ్యాణ, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.20 లక్షల పట్టివేత

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి చౌరస్తా వద్ద నేరేడుచర్ల ఎస్ఐ పి.పరమేష్ సిబ్బందితో కలసి వాహన తనిఖీ చేస్తుండగా మండలంలోని కేతిరెడ్డిగూడెంకుచెందిన బొల్లం వీరయ్య డ్రైవర్ అశోక్ లే లాండ్ ట్రాలీ వాహనంలో రూ.1,20,000లు తరలిస్తుండగా పట్టుకొని స్వాధీనం చేసుకొని సరైన పత్రాలు, ఆధారాలు చూపించకపోవడంతో ఆర్డీవోకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

## మొక్కలను రక్షించి పర్యావరణాన్ని కాపాడండి

*తిరుమలగిరి 14 ప్రభాతవార్త*

నీరు పోసి మొక్కలను బతికించండి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అని వారోత్సవాలలో భాగంగా మండలంలోని తొండ గ్రామంలో శనివారం మొక్కలను నీరు పోసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ సిబ్బంది, వహిళ సంఘం నాయకురాళ్లు, వివోఏలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి ఎస్తేర్, తహసీల్దార్ రమణరెడ్డి, ఎంపిడిఓ ఉమేష్‌చారి, ఎంపిఓ మారయ్య, పంచాయతీ కార్యదర్శి యాకుబ్‌రెడ్డి, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివోఏలు, మహిళ సంఘం సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కుమార్ కుటుంబానికి ఆర్థికసాయం

*తిరుమలగిరి 14 ప్రభాతవార్త*

ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన చీమల కుమార్ కుటుంబానికి తిరుమలగిరి పట్టణ యాదవ సంఘం రూ.35 వేల ఆర్థికసాయం శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు పయ్యావుల వెంకన్న, కడెం మల్లయ్య, గాదరబోయిన నగేష్, పనికెర యాదగిరి, చిలుకల లింగయ్య, ఏనుగుల నాగన్న, డైరెక్టర్ వేల్పుల లింగయ్య, గాదరబోయిన లింగయ్య, జక్కుల రమేష్, బేతు ఎర్రయ్య, గాదరబోయిన సాంబయ్య, ఉప్పలయ్య, రాములు, వీరేష్, చిన్న లింగయ్య, లింగయ్య, అంజయ్య, వెంకన్న, మల్లయ్య, కొండయ్య, సుధాకర్, మధు, అవిలయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

*తిరుమలగిరి 14 ప్రభాతవార్త*

మండలంలోని బండ్లపల్లి గ్రామపంచాయతీలోని 38 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిలో పేదలు శనివారం ఇంటి స్థలాల కోసం గుడిసెలు వేశారు. ఈ సందర్భంగా గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య మాట్లాడుతూ బండ్లపల్లి ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ కులాలకు చెందిన అనేక మంది పేదలకు ఇంటి స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారని బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తుందని ఆశతో ఇన్ని రోజులు ఎదురుచూసి నిరాశకు గురయ్యారని అన్నారు. పంచాయతీలో ఉన్న ప్రభుత్వ భూమిలో సుమారు 100 మంది పేదలు నివాస స్థలం కోసం గుడిసెలు ఏర్పరచుకున్నారని వారందరికి సంబంధిత అధికారులు తక్షణమే ఇంటి స్థల పట్టాలు ఇవ్వాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలు రాగానే పేదలందరికి ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇస్తామని మోసపూరితమైన వాగ్ధానాలతో అధికారంలోకి వచ్చి పేదలను మోసం చేసిందని రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పేదల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో కోక సరిత, ఏపూరి పద్మ, ప్రభాకర్, మరియమ్మ, నరేష్, రాములు, రేణుక, శిరీష పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ మహాసభల పోస్టర్ విడుదల

*అడ్డగూడూరు 14 ప్రభాతవార్త*

అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర ద్వితీయ మహాసభలు ఈ నెల 29, 30న హైదరాబాద్ మహానగరంలో జరగనున్నాయని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ పేర్కొన్నారు. మహాసభ వాల్ పోస్టర్లను శనివారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పించలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బెల్లి శ్రీకాంత్, నక్క నాగరాజు, శంకర్, నరేష్‌ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

## నీరు పోసి మొక్కలను రక్షించండి

*తుంగతుర్తి 14 ప్రభాతవార్త*

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి నీరు పోసి కాపాడడంతో పాటు ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటును వినియోగించుకోని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. మొక్కలను రక్షించే వారోత్సవాలలో భాగంగా శనివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో అటవీ మరియు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొని మొక్కలకు నీరు పోసి మాట్లాడారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మానవ మనుగడకు పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంత అవసరమో ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అంత కీలకమని అన్నారు. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు ప్రస్తుతం వర్షాలు లేక ఎండుతున్నాయని వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ
## ఎస్పి సంగ్రామ్ సింగ్ జి పాటిల్



*మహబూబాబాద్, అక్టోబర్14, ప్రభాతవార్త*

ప్రశాంతమైన వాతావర ణంలో ఎన్నికల నిర్వహణ జరుగాలని జిల్లా ఎస్పి సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అన్నారు. ఎన్నికల దృశ్య శనివారం జిల్లా పోలీస్ కార్యాల యంలో పోలీస్ అధికారులతో అంతర్‌జిల్లా సమన్వయ సమావేశం నిర్వహించారు. అంతర్‌జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు, వాహనాల రాకపోకల గురించి చర్చించినట్లు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ములుగు, మహబూబాబాద్ జిల్లాల సరిహద్దుల్లో మావోయిస్టుల నుండి ఇలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన నిఘా, పోలీస్ గస్తి ఏర్పాట్లపై సమీక్షించినట్లు తెలిపారు. రూ.50వేల కంటే ఎక్కువ మొత్తంలో నగదు రవాణా, మద్యం, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల నిర్వహణ, తనిఖీలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ములుగు ఎస్పి గౌస్ ఆలం, ఏఎస్పి అశోక్‌కుమార్, ఏటూరు నాగారం ఏఎస్పి సంకీర్త్ సిరిశెట్టి, మహబూబాబాద్ అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య, డిఎస్పి తీర్థాల సత్యనారాయణ పాల్గొన్నారు.

## భారాస గెలుపు కోసం ఆహర్నిశలు కృషిచేయాలి



*మహబూబాబాద్, అక్టోబర్14, ప్రభాతవార్త*

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బారాస పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు ఆహర్నిశలు కృషిచేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని 1వ వార్డు ఈదులపూసపల్లి గ్రామంలో బూత్‌స్థాయి కమిటీ సమావేశం నిర్వహించి దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తున్న వేళ వివిధ పార్టీల నాయకులు మాయమాటలు చెప్పడానికి వస్తుంటారని వారి మాటలు ఎవరు నమ్మవద్దన్నారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రంలో అందరికి సమన్యాయం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీకి అండగా ఉండి బారి మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షుడు గద్దె రవి, యూత్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్‌రెడ్డి, ఇంచార్జ్ సుదగాని మురళిగౌడ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ విద్యార్థినిది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్14, ప్రభాతవార్త*

గ్రూప్-2 పరీక్ష వాయిదా పడిందని మనస్తాపానికి గురై హైద్రాబాద్‌లోని అశోక్‌నగర్‌లో ప్రైవేట్ హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకొని చనిపోయిన ప్రవళికది ఆత్మహత్య కాదని ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడ్డారు. శనివారం అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమంలో చేపట్టారు. నాయకులు సోమన్న, కేలోత్ సాయికుమార్, ప్రవీణ్‌లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత సంవత్సర కాలంలో ఇది 8వ నిరుద్యోగ హత్య అన్నారు. సరైన ప్రణాళిక లేక రాష్ట్రంలో టిఎస్‌పిఎస్‌సి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాం˘న్నారు. పరీక్ష నిర్వహణ లోపభూయిష్టంగా ఉండి దానికి తోడు పారదర్శకంగా నిర్వహించకపోవడంలాంటి వాటివల్ల మళ్లీ మళ్లీ సమయాన్ని పొడిగించడం ద్వారా నిరుద్యోగులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కోచింగ్ సెంటర్‌లకు లక్షలు వెచ్చించి హాస్టల్స్‌లో వేలాది రూపాయలు ఖర్చుచేసి నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం కనీసం పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలోకి ఆహ్వానించడానికి పోన్నాల ఇంటికి వెళ్లిన కేటిఆర్‌కు విద్యార్థిని మరణిస్తే కనీస భరోసా కల్పించే సమయం లేదా అని వారు ప్రశ్నించారు. మృతురాలి కుటుంబాన్ని ఆదుకో డిమాండ్ చేశారు.




## జమ్మిచెట్టు ఊరేగింపు



*దమ్మపేటరూరల్,అక్టోబర్ 14 ప్రభాతవార్త :*

బతుకమ్మ సంబరాలు జరపాలంటే ముందుగా జమ్మిచెట్టు పూజా కార్యక్రమం ఎంతో ముఖ్యమైనది. ఈ జమ్మి (శమి) పూజ చేసిన తర్వాతనే ఆడపడుచులు బతుకమ్మ ఏర్పాట్లు చేస్తారు. దీనిలో భాగంగానే మండల కేంద్రంలోని అర్బన్‌కాలనీకి చెందిన మహిళలు కొందరు జమ్మిచెట్టుకు పూజలు చేసి భక్తి శ్రద్దలతో గ్రామంలో ఊరేగించారు. అర్బన్ కాలనీ నుండి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు కోలాట మేళతాళములతో ,డప్పువాయిధ్యాలతో ఊరేగించారు. జమ్మిచెట్టు కు పూజలు చేసిన అనంతరం మాత్రమే బతుకమ్మ సంబరాలను ప్రారంభిస్తారు. పట్టణంలో మొత్తం నాలుగు ప్రధాన కూడళ్ళు లో బతుకమ్మ సంబరాలు వ్వచ్చందంగా జరుపుకుంటున్నారు. గతంలో ప్రభుత్వం చేత కొన్ని ప్రోత్సాహకాలు అందించే వారని, ఇప్పుడు బతుకమ్మ ఉత్సవాల గురించి మహిళా సంఘాలు గానీ లేదా సంబందిత మహిళా సంక్షేమ శాఖలు గానీ పట్టించుకోవడంలేదని కొందరు మహిళలు విమర్శిస్తున్నారు. ఎవరికి వారే స్వచ్ఛందంగా బతుకమ్మ సంబరాలు చేసుకుంటూ ఆనందోత్సాహాలతో విజయదశమి వేడుకలు నిర్వహించుకుంటున్నారు.

## ఎంగిలపూల బతుకమ్మతో పండుగ ఆరంభం



*రాజాపేట ప్రభాతవార్త:*

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయంలో భాగంగా అతి ముఖ్యమైన బతుకమ్మ పండుగ శనివారం ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైంది. పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు తంగేడు, గునుగు, ముత్యాల పూలు, ఇతర అందుబాటులోని పూలను సేకరించి బతుకమ్మను అందంగా పేర్చి ప్రధాన కూడల్లలో, దేవాలయాల ముందుసామూహికంగా బతుకమ్మల ను ఏర్పాటు చేసి మహిళలు పాటలు పాడుతూ, ఆటలు ఆడుత˘ూ, ఎంగిలిపూలబతుకమ్మను జరుపుకున్నారు. కొత్త బట్టలు ధరించిన మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాజాపేటకు చెందిన తెలంగాణ రాష్ట్ర జాగృతి ఉపాధ్యక్షురాలు మంచాల వరలక్ష్మి, శ్రీనివాసులు పండుగలో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

## చల్లూరులో కాంగ్రెస్ గ్రామ అనుబంధ శాఖల ఏర్పాటు

*రాజాపేట ప్రభాతవార్త:*

మండలం చల్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అనుబంధ కమిటీలు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షులుగా బింగి కరుణాకర్, ఉపాధ్యక్షులుగా గుంటి కరుణాకర్, కొండపాక మధు, ఎండి.బాబా, ప్రధాన కార్యదర్శిగా బొంత ప్రవీణ్, సహాయకార్యదర్శిగా గుజ్జుక ఉపేందర్, కోశాధికారిగా పోతురాజు ఎల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా గ్యార రాములు, గుంటి యాదగిరి, గుంటి శేఖర్, బొంతరాజు, వర్కల శ్రీనివాస్, పోతరాజు మల్లేశం, బతోజు రవిచారి, జంగిల్ అనుక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ కమిటీ అధ్యక్షులుగా నంగునూరు మనీ గౌడ్, ఉపాధ్యక్షులుగా బడే శివ, మీస కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సట్ట శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా పల్లెపాటి నవీన్, కోశాధికారిగా సార్ల దశరథ, కార్యవర్గ సభ్యులుగా ఎస్‌కే.కబీర్, ఎండి.గౌస్, మాటూరి నవీన్, ఉచ్చంతల గణేష్‌లను ఎన్నుకున్నారు.

# దాతల సహకారం కొరకు నిరీక్షణ

## కొడుకు బ్రెయిన్ సర్జరీ కోసం తల్లిదండ్రుల తపన

కారేపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త :

కళ్ళఎదుట కొడుకు అనారోగ్యంతో బాధపడుతూ ఆదుస్థితి చూడలేక మా కొడుకు బ్రెయిన్ సర్జరీ కోసం దాతలు ఎవరైనా సహకరించి మా బాబు ప్రాణాలను కాపాడండంటూ అనారోగ్యంతో బాధపడుతున్న తల్లిదండ్రులు వేడుకుంటున్న వైనం ఇది. సింగరేణి మండల పరిధిలోని గాదెపాడు గ్రామానికి చెందిన భూక్యా సంతు ప్రమీలలకు ఇద్దరు పిల్లలున్నారు. వారిలో పెద్ద కుమారుడు భూక్యా హర్షిత్ ప్రస్తుతం 7వ తరగతి చదువుతున్నాడు. 2017వ సంవత్సరంలో జ్వరం రావడంతో ఖమ్మంలో చికిత్స అందించిన ఫలితం లేకపోవడంతో హైదరాబాద్‌లోని రెయిన్‌బో హాస్పిటల్‌లో జాయిన్ చేయించారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు మెదడులో నారు చేరిందని అత్యవసరంగా సర్జరీ చేయాలని సూచించడంతో సర్జరీ చేయించుకొని ఇంటికి వచ్చిన తర్వాత మరల వ్యాధి తిరగబడడంతో మళ్ళీ రెయిన్‌బో హాస్పిటల్‌లో జాయిన్ చేయించారు. దీంతో వైద్యులు మొదటిసారి చేసిన



సర్జరీ సక్సెస్ కాలేదని మళ్ళీ 2వసారి సర్జరీ చేయాలని వైద్యులు తెలపడంతో కుమారుడుని దక్కించుకోవాలని ఆశతో 2వ సారి సైతం సర్జరీ చేయించారు. సర్జరీ అనంతరం నెలకు ఒకసారి చెకప్‌కి వెళ్ళాల్సి ఉన్న డబ్బులు లేక చెకప్‌కి వెళ్లకపోవడంతో 2వ సారి చేసిన సర్జరీ కూడా విజయవంతం కాలేదని తైద్యులు మరోసారి అంటే 3వసారి సర్జరీ చేయాలని ఈ నెల 9వతేదీన రెయినబో హాస్పటల్‌కి చెకప్ కోసం వెళితే వైద్యులు చెప్పారని హర్షిత్ తల్లిదండ్రులు వాపోతున్నారు. ఒకవైపు హర్షిత్ తండ్రి సంతుకి



2021వ సంవత్సరంలో రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయమై బ్రెయిన్ సర్జరీ చెశారు. సర్జరీ అనంతరం సంతుకి పక్షవాతం రావడంతో మంచానికి పరిమితమైయ్యాడు. ఇది ఇలా ఉండగా హర్షిత్ తల్లి ప్రమీలకి కండరాలు, ఎముకల బలహీనత వ్యాధి రావడంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చూపించుకో ఇంత వరకు వైద్యానికి రూ. 12లక్షలు ఖర్చుపెట్టామని, ఇక వైద్యం చేయించుకోవడం తమ వల్ల కాదని, కనీసం తమ కుమారుడి ప్రాణాలైన దాతలు కాపాడాలని హర్షిత్ తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. మేము ఇద్దరం ఉన్నత విద్య చదివినా ఉపయోగం లేకుండా పోయిందని, తమ పిల్లల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందని, ఒకే ఇంట్లో ముగ్గురం వికలాంగులుగా మారామని హర్షిత్ తల్లిదండ్రులు రోధిస్తున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

కారేపల్లి,అక్టోబర్ 14, ప్రభాతవార్త :

మండలంలో కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు వజియభాయ్ శనివారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఇటీవల ద్విచక్ర వాహన ప్రమాదంలో స్వల్ప గాయాలై ఇంట్లో చికిత్స పొందుతున్న సింగరేణి మండల విలేఖరి అవోకోని శనివారం విజయబాబు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జర్నలిస్టు కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని



భరోసాను కల్పించారు. అదే విధంగా ఉసిరికాయలపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన భూక్యా లక్ష్మీ కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన



కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, షేర్, దోనినాయక్, ధరావత్ లాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన సంబురాలు

కారేపల్లి,అక్టోబర్ 14, ప్రభాతవార్త :

సింగరేణి మండల పరిధిలోని గ్రామాల్లో శనివారం ఎంగిలిపూల బతుకమ్మతో బతుకమ్మ సంబురాలు ప్రారంభమైయ్యాయి. తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే వేడుకే బతుకమ్మ. అత్యంత భక్తిశ్రద్దలతో 9రోజుల పాటు చేసుకునే ఈ పండుగ పలు రకాల పూలను వరుస క్రమంలో పేర్చి బతుకమ్మలను ఏర్పాటు చేశారు. పూల కొనుగోలు దారులు,







విక్రమదారులలతో కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో కిటకిటలాడాయి. తంగేడు, గునుగు, బంతిపూల అమ్మకాలు బాగా జరిగాయి. సిరిసిల్ల పట్టన వీధుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేశారు. మహిళలు 9రోజుల పాటు ఎంగిలిపూల బతుకమ్మ, అటుకుల, ముదపప్పు, నాన బియ్యం, అట్ల, అలిగిన, వేపకాయ, వెన్నముద్దల, సద్దుల బతుకమ్మ వేడుకలను జరుపుకోనున్నారు.

## మమత మెడికల్ కాలేజీకి శరీరాన్ని దానం చేసిన గుడిమెట్ల రజిత

వైరా రూరల్, అక్టోబర్14,ప్రభాతవార్త:



ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి, మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత ఖమ్మంలోని మమత మెడికల్ కాలేజీకి తన శరీరాన్ని దానం చేశారు. శనివారం తన పెద్ద కుమారుడు జీవి.రామన్ పుట్టినరోజు సందర్భంగా గుడిమెట్ల రజిత మరణానంతరం తన మొత్తం శరీరాన్ని మమత మెడికల్ కళాశాలకు దానం చేస్తూ అగ్రిమెంట్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ బ్రతికి ఉన్నప్పుడే కాదు చనిపోయిన తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడాలని తన శరీరాన్ని దానం చేశానని, చనిపోయిన తర్వాత నిరుపయోగంగా మట్టిలో కలిసిపోవడం కంటే వైద్య పరిశోధనలకు ఉపయోగపడటం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కల్పన, డాక్టర్ సంగీత, డాక్టర్ గుడిమెట్ల మోహన్‌రావు, గుడిమెట్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



వైరారూరల్,అక్టోబర్14,ప్రభాతవార్త:

వైరా మండలం గరికపాడు గ్రామం నందు సత్సంగ్ సేవా సమితి ఆధ్వర్యంలో హానోక్ ఐకేర్ సెంటర్ ఆప్టికల్ షోరూం వైరా వారు కంటి పరీక్షలు చేసి కళ్ళద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కోటా ఏలీషా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రావు, మాధవి, కంటి సహాయ వైద్యనిపుణులు లికిత, సత్సంగ్ సేవా సమితి దోనేపూడి సురేందర్, ఫణీత సురేష్, జయరాజు, ఖాసిం, కృష్ణశర్మ, శీలం సురేందర్‌రెడినడ, రేమళ్ళ గాంధి, చంద్రశేఖర్‌రెడ్డి, లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మెరుగు రత్నరాజు, ఫొస్టర్ల నతనేలు, యోషోహవ, చక్రవర్తి, వార్డు మెంబర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.




## నేడు రొట్టమాకురేవు అవార్డుల (2023) ప్రధానోత్సవం

కారేపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త :



ఏటా ప్రధానం చేసే రొట్టమాకు రేవు అవార్డుల (2023) ప్రధానోత్సవం ఆదివారం హైదరాబాద్‌లో కన్నులపండుగ్గా జరవనున్నట్లు ప్రముఖ కవి యాకూబ్ తెలిపారు. మండల పరిధిలోని రొట్టెమాకురేవులో శనివారం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అక్టోబర్ 15 సాయంత్రం 6గంటలకు రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్, హైదరాబాద్‌లో జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా షేక్ మహమ్మద్ మియా స్మార అవార్డు ప్రసిన్ (ఎవరికి వర్తిస్తే వారికి) పురిటిపాటి రామిరెడ్డి స్మారక అవార్డు పెనుగొండ సరసిజ (ఇక మారాల్సింది నువ్వే) , కెఎల్ నర్సింహరావు స్మారక అవార్డు తెలుగు వెంకటేష్ (తూనిగతో సాయంకాలం, సుంకర గోపాలయ్య, మా నాయిన పాట) లకు అవార్డులు ప్రధానం చేయనున్నట్లు యాకూబ్ తెలిపారు. సభకు ముఖ్య అతిథులుగా కె శివారెడ్డి, గోరటి వెంకన్న, జూలూరు గౌరీశంకర్, మామిడి హరికృష్ణ, జి లక్ష్మీ నర్సయ్యలు పాల్గొననున్నారని కవి యాకూబ్ పేర్కొన్నారు.

## ఉద్యమకారుల డిమాండ్లను పార్టీ మ్యానిఫెస్టోలో చేర్చాలి

కారేపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర వహించిన తెలంగాణ ఉద్యమ కారుల డిమాండ్లను టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో చేర్చాలని కోరుతూ శనివారం కారేపల్లి బస్టాండ్ సెంటర్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహం ముందు పలువురు ఉద్యమకారులు ప్లేకార్డులతో ప్రదర్శన నిర్వహించారు.రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర వహించిన ఉద్యమకారులు అనేకమంతి టీఆర్ఎస్ పార్టీ జెండా కిందనే ఉన్నామని, ఎన్నో కేసులు ఉద్యమ సమయంలో బనాయించిన పార్టీ ఉన్నతి కోసమే తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు రూ. 25వేలు పెన్షన్ ఇవ్వాలని, 250గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలని కోరుతున్నారు. అదే విధంగా ఇంటి నిర్మాణానికి రూ. సముచిత స్థానం కల్పించి నామినేటెడ్ పదువులు అవకాశం కల్పించాలని అంటున్నారు. ఉద్యమ సమయంలో అమరులైన కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ జర్నలిస్టులకు ఇంటి స్థలాలను లేదా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని ఉద్యమకారులు సోమందుల నాగరాజు, జూపెల్లి రాము, తోటమల్ల సాయికుమార్ టి నారాయణలు కోరుతున్నారు.

## హస్తం పార్టీ అధికారంలోకి రావడం తథ్యం

కామేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

వచ్చే నెల 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని హస్తం పార్టీ అధికారంలోకి రావడం తథ్యం అని పెంజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, తాళ్ళగూడెం సర్పంచ్ లకావత్ సునీత అన్నారు.శనివారం తాళ్లగూడెంలో నిర్వహించిన సమావేశంలో ప్రసంగించారు రోజురోజుకు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ఆదరణ పెరుగుతుందన్నారు. తాళ్లగూడెంలో బీఆర్ఎస్ పార్టీలో ఎవ్వరు కూడా చేరలేదని అన్నారు.ఈ విషయంలో బీఆర్ఎస్ చేస్తున్న అసత్య ప్రచారాన్ని విడనాడాలని కోరారు.ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ 10వేల మెజార్టీతో విజయం సాధిస్తుందని ధీమాను వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో పుచ్చకాయల అప్పారావు, వెంకటియా, కంపసాటి కోటేశ్వరావు, తుపాకుల రమేష్, వేముల రమేష్, చిప్పలపల్లి బాలశౌరి, కమటం రామారావు పాల్గొన్నారు.




# సత్తుపల్లిని జిల్లా చేస్తా ... అవకాశమివ్వండి

## -బీఆర్ఎస్ ప్రభుత్వం దోపిడి తప్ప అభివృద్ధి లేదు -గ్రామాలలో లోపించిన పారిశుద్ధ్యం

**విలేకరుల సమావేశంలో కొండూరు**

సత్తుపల్లి, అక్టోబర్ 14,(ప్రభాతవార్త): సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక సత్తుపల్లి జిల్లా కావాలనే ఆకాంక్షను ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తరువాత జిల్లా చేసి తీరుతామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నేత కొండూరు సుధాకర్ అన్నారు. నియోజకవర్గంలో ఈనెల 4వ తేదీ నుండి 8 రోజుల పాటు 140 కి. మీటర్లు 5 మండలాల్లో ప్రజా సంకల్ప పాదయాత్ర కాంగ్రెస్ ప్రముఖులు, మాజీ మంత్రులు, తుమ్మల నాగేశ్వరరావు, సంభాని చంద్రశేఖర్, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టిపిసిసి ప్రచార కార్యదర్శి పోటూరి మానవతారాయ్, డిసిసిబి మాజీ అధ్యక్షులు మువ్వా విజయ్ బాబుల ఆశీర్వచనాలతో దిగ్విజయంగా పూర్తి చేసుకున్నామని, పాదయాత్రలో ఆదరించిన ప్రజలందరికీ ఈ సందర్భంగా కొండూరు అభినందనలు తెలిపారు. సత్తుపల్లి జిల్లాఏర్పాట కోసం గతంలో వివిధ పార్టీలు, స్వచ్ఛంధ సంస్థలు 129 రోజులు నిరాహార దీక్షలు చేసినప్పటికీ అధికార బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, నాడు ప్రస్తుత ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సైతం జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పి నేడు దాని ఊసే ఎత్తడం లేదని కొండూరు ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఒక అవకాశం ఇస్తే ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన




అనంతరం జిల్లా చేసి తీరుతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నియజకవర్గంలో 8 రోజుల పాటు ఐదు మండలాల్లో పలు గ్రామాలలో పారిశుధ్య లోపాలతో డెంగ్యూ జ్వరాలతో బాధపడుతున్నారని, డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారని, విద్యుత్ కోతతో పంటలు ఎండి పోతున్నాయని, గృహలక్ష్మీ పథకం కోసం ఎంతో మంది దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఫలితం లేదని, ఇలా తదితర సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నట్లు తన దృష్టికి తీసుకొచ్చారని ఆయన అన్నారు. సకాలంలో సాగర్ జలాలు విడుదల కాక రైతుల పంటలు ఎండి పోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నట్లు తన దృష్టికి తీసుకొచ్చారని కొండూరు అన్నారు. 50 రోజులలో జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని ఓడించి సత్తుపల్లి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దామని ఈ సందర్భంగా కొండూరు అన్నారు. 3 నెలల క్రితం నియోజకర్గంలో 1100 దళిత యూనిట్లు వచ్చినప్పటికీ ఒక్క దళితుడికి మంజూరుచేసిన పాపాన పోలేదని, ఎన్నికలు వస్తున్న సందర్భంగా జీవోల మీద జీవోలు విడుదల చేయించి ప్రజలను మోసం చేస్తున్నారని కొండూరు దుయ్యబట్టారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా మార్పు కోరుకుంటున్నారని, ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన వెంటనే ప్రజలకు అనుకూలమైన పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేష్, గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, కొత్తూరు కోటేశ్వరరావు, మందపాటి రవీంధర్ రెడ్డి, కంభంపాటి కాంతారావు, వై. సురేష్, ప్రసాద్, ఉదయ్ కుమార్, దొడ్డా అమ్ములు, నాగరాజు, నాగల ప్రసాద్, మోరబోయిన ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే సండ్ర విస్తృత ఎన్నికల ప్రచారం

*- ఊరూరా అభివృద్ధి, ప్రజల్లో అభిమానం...- బతుకమ్మలు, పూల జల్లులతో ఘన స్వాగతం...*
*- సండ్ర వెంటే మేమంతా అంటున్న పల్లె జనం..- సండ్రకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు..*
*- అభివృద్ధి చేశాం... ఆదరించండి.. - సత్తుపల్లిలో బీఆర్ఎస్‌ను గెలిపించండి..*



కల్లూరు, అక్టోబర్ 14, (ప్రభాతవార్త) మండల పరిధిలోని ఎర్రబంజర్, బత్తులపల్లి, కప్పలబంధం, లక్ష్మీపురం, అడవి బోడిమల్లె గ్రామాలలో శనివారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా విస్తృత ప్రచారం నిర్వహించారు. సండ్ర వెంటే మేమంతా అంటూ, బ్యాండ్ మేళాలు, తీన్ మార్ డప్పులతో కోలాట నృత్యల నడుమ పూలవర్షంతో సండ్రకు మహిళలు, యువకులు, వృద్ధులు, సత్తుపల్లి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా సండ్రనే రావాలి, మీరే కావాలంటూ, ప్రజలు జై సండ్ర, జై కేసీఆర్ నినాదాలతో హోరెత్తించారు. సండ్రకు గ్రామస్తులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏ గ్రామం వెళ్ళినా సండ్రకు అదే జోరు, అదే హోరు రోజు రోజుకు అభిమానుల్లో ఉప్పొంగుతున్న అభిమానం నడుమ సండ్ర ఎన్నికల ప్రచారం ముమ్మరంగా ముందుకు దూసుకుపోతుంది. మళ్ళీ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర గెలుపు తథ్యం అనడానికి పల్లెల్లో జనం చూపిస్తున్న ఆదరణే నిదర్శనం అని అన్నారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి మీ గ్రామాల్లో మీ ఇళ్ళ ముందు మీ కళ్ళ ముందే కనబడుతుందని, సీఎం కేసీఆర్ సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని, మాటలతో కాకుండా అభివృద్ధి చేతల్లో చేసి చూపించిన తెలంగాణ ప్రభుత్వాన్ని మళ్ళీ ఆదరించాలని అన్నారు. ఎన్నికల సీజన్‌లో వచ్చిన నాయకులు ఎన్నికల తరువాత కనబడరని కానీ, బీఆర్ఎస్ ప్రభుత్వం, నాయకులు మీ కష్టసుఖాల్లో మీ వెన్నంటే ఉన్నారని, ఇకపై కూడా మీ వెన్నంటే ఉంటారన్నారు. వారంటీ లేని ఆరు గ్యారెంటీల పత్రాలతో వచ్చే వారిని నమ్మి మోసపోవద్దని





హితవు పలికారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలను కలుపుకుని అభివృద్ధి పథంలో నడిపించే మహా నాయకుడు సీఎం కేసీఆర్‌ను మళ్ళీ గెలిపించి హ్యాట్రిక్ సీఎంని చేయడమే మన కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, జట్పీ మండల కోఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, కమ్మ మండల యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, సీనియర్ నాయకులు అత్తునూరి సత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లాభాల బాటలో సత్తుపల్లి ఆర్టీసీ డిపో

### గత నెలలో రూ. 2 కోట్ల 30 లక్షల ఆదాయం ..!

### ప్రయాణికులకు దసరా దమాక : డిఎం

సత్తుపల్లి, అక్టోబర్ 14, (ప్రభాతవార్త): సత్తుపల్లి ఆర్టీసీ డిపో లాభాలబాటలో పయణిస్తుంది. సెప్టెంబర్ నెలలో రూ. 2 కోట్ల 30 లక్షలు డిపోకు ఆధాయం వచ్చినట్లు డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మీ తెలిపారు. దసరా పండుగ సందర్భంగా డిపో మరింత లాభాల బాటలో నడిచేందుకుగాను ఆర్టీసీ



ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు లక్కీ డ్రా ద్వారా ప్రయాణికులకు ప్రత్యేక బహుమతులు అందజేయనున్నట్లు డిఎం రాజ్యలక్ష్మీ శనివారం పత్రికలకు తెలిపారు. దసరా పండుగ సందర్భంగా 13వ తేదీ నుండి 24వ తేదీ వరకు 84 ప్రత్యేక బస్సులను సాధారణ చార్జీలతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బస్సులలో ప్రయాణించే ప్రయాణికులు ప్రయాణం పూర్తయిన తరువాత టికెట్లు వెనుకాల ఫోన్ నెంబర్ రాసి ఆయా బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన బాక్సులలో వేసినట్లయితే తరువాత తీసే లక్కీ డ్రాలో ఖమ్మంరీజియన్ పరిధిలో 10 మందికి ప్రత్యేక బహుమతులను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఖమ్మం రీజియన్ పరిధిలో ఐదుగురు పురుషులకు, ఐదుగురు మహిళలక లక్కీ లక్కీడ్రా విజేతలకు ఎండి. సజ్జనార్ చేతుల మీదుగా ఒక్కొక్కరికీ రూ. 9,900 విలువగల బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. తిరుపతివెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం సత్తుపల్లి డిపోకు ప్రతి నెల రూ. 300 విలువచేసే దర్శనం టికెట్లుగతంలో 400 టికెట్లు ఉండేవని, ఇప్పుడు వాటిని 1000 టికెట్ల వరకు అధనంగా ఇచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సురక్షితమైన, సుఖమైన ప్రయాణం ఆర్టీసీలో ప్రయాణించి సుఖంగా గమ్యం చేరుకోవాలని ప్రయాణికులను డిఎం రాజ్యలక్ష్మీ కోరుతున్నారు.

## సెవెంత్‌డే అడ్వంటిస్ట్ చర్చిలో పాస్టర్స్ అభినందన సభ



తల్లాడ, అక్టోబర్ 14, (ప్రభాతవార్త) మండల పరిధిలోని పాత పినపాక గ్రామంలో గల సెవెంత్‌డే అడ్వంటిస్ట్ చర్చిలో శనివారం పాస్టర్స్ అభినందన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ ఎస్‌డిపి కో-ఆర్డినేటర్ పాస్టర్ టి. మధుబాబు, వారి సతీమణి టి. కళ్యాణిలను పూలమాలతో, శాలువాతో ఘనంగా సత్కరించి మెమోంటో అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, యవ్వనస్తులు, సంఘస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాల భారతిలో బతుకమ్మ సంబరాలు

తల్లాడ, అక్టోబర్ 14, (ప్రభాతవార్త) తెలంగాణ సాంస్కృతీ సాంప్రదాయాల్లో భాగమైన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని స్థానిక కెవిఎం జూనియర్ కళాశాల, బాల భారతి విద్యాలయం ఆధ్వర్యంలో శనివారం 107 బతుకమ్మలతో పాటు ఆట పాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇటీవల నిర్వహించిన ఏషియన్‌గేమ్స్‌లో మన భారతదేశం 107 పతకాలను కైవసం చేసుకున్న శుభ సందర్భంగా విజేతలందరికీ



శుభాకాంక్షలతో భారతదేశ ఆకృతిలో ఏర్పాటు చేయబడిన బతుకమ్మలు చూపరులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ కోటగిరి శ్రావణి, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 29న సీఎం కేసీఆర్ తుంగతుర్తి సమర శంఖారావం సభ

**-ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్**

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూర్ పట్టణంలోని మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్టీ మోత్కూరు మున్సిపాలిటీ, మోత్కూర్, అడ్డగూడూర్ మండలాల బూత్ ఇన్చార్జిల సన్నాక సమావేశంలో తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డిలు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాబోయే



అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్క ఓటరుకు తెలియజేసి, ముఖ్యంగా గ్రామగ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి, ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి, ముఖ్యంగా గ్రామాల్లో చేసిన అభివృద్ధి గురించి ఓటర్లతో చర్చించి మళ్లీ తుంగతుర్తి గడ్డపై అత్యధిక మెజార్టీతో గులాబీ జెండా ఎగురవేసి ముఖ్యమంత్రికి కానుకగా ఇవ్వాలన్నారు. ఈనెల 29న తిరుమలగిరి పట్టణంలో సీఎం కేసీఆర్ తుంగతుర్తి సమర శంఖారావం సభకు మోత్కూరు, మోత్కూరు మున్సిపాలిటీ, అడ్డగూడూరు మండలాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు.

## ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

మండల కేంద్రం వీర్ల చెరువు బతుకమ్మ ఘాట్ వద్ద ఘనంగా ప్రారంభ అయిన ఎంగిలి బతుకమ్మ సంబరాలు, భారీ బతుకమ్మలతో హాజరు అయిన గ్రామ ఆడపడుచులకు, ప్రజా ప్రతినిధులు స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్, ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, స్థానిక అఖిల పక్ష నాయకులు, యువజన సభ్యులు

## చల్లూరులో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులే పంపిణీ చేశారు. లబ్ధి దారులు యెషబోయిన మల్లేశం రూ.60వేలు, గుంటి వెంకటేశం రూ.27వేల 5వందలు చెక్కులు అందుకున్నారు. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇప్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్కలగాల్ రెడ్డి, మాటూరి రాజయ్య, సామల రమేష్, గుంటి కృష్ణ, మాటూరి వెంకటేశం, మీస బాలమల్లయ్య, గణపురం మార్కోండేయులు, అర్కల బుచ్చిరెడ్డి, గంగు పాపిరెడ్డి, రంగురాజిరెడ్డి, గుంటి నర్సింహులు, కూతురు నర్సయ్య, ముత్యాల తిరుపతి, కిసరి సత్యయ్య, బొంత సుధాకర్, ఉచ్చంతల నాగరాజు, షాడ స్వామి, సాట్ట ప్రశాంత్, బండపల్లి మధు, ఆముదాల అజయ్, కొండపాక లక్ష్మిపతి, గుమ్ముల మహేష్, మాటూరి వివేకానంద, చెట్కూరి భాను, ఆముదల విజయ్, గంధమల్ల వెంకటేశం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత విగ్రహం ఏర్పాటు



రాజాపేట ప్రభాతవార్త:

శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాజాపేట మండల కేంద్రంలో ఆదివారం దుర్గామాత విగ్రహం ఏర్పాటు రాజాపేట ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో చేస్తున్నారు. హైదరాబాదులో ప్రత్యేక ఆకర్షిణీయమైన అమ్మవారి విగ్రహాన్ని శనివారం దాత దాచేపల్లి శ్రీనివాసులు కొనుగోలు చేసి రాజపేటకు తరిలించారు. ఇప్పటికే మండపం అందంగా ఏర్పాటు చేశారు తోమ్మిది రోజులపాటు భక్తులచే పూజలు అందుకోనున్న దుర్గామాత దసరా పండుగ తర్వాత రోజు నిమజ్జనం చేయనున్నట్లు నిర్వహాకులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం నాగాయపల్లి తండాకు చెందిన 150 మంది కార్యకర్తలు శనివారం డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఆలేరు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలవబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, జిల్లా జనరల్ సెక్రెటరీ కొమ్మిరిశెట్టి నరసింహులు, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, ధనావత్ మోహన్ బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తజాలలో మహేంద్ర యువసేన గ్రామ కమిటీ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం కొత్తజాలలో మహేంద్ర యువసేన గ్రామ కమిటీ మహేంద్ర యువసేన మండల అధ్యక్షుడు బిల్లకుదురు రాజు గ్రామ శాఖ అధ్యక్షులు మహిపాల్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా అధ్యక్షులు మహిపాల్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా అధ్యక్షులుగా ఠాగూర్ ధనరాజ్ సింగ్, ఉపాధ్యక్షులుగా దాచారం విష్ణువర్ధన్ రెడ్డి, సెక్రటరీ జనరల్‌గా లింగాల శ్రీనివాస్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా దాచారం సందీప్ రెడ్డి, కోశాధికారిగా కాకల యాదగిరిలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఠాగూర్ ధర్మేందర్ సింగ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ గంధమల్ల సురేష్, మహేంద్ర యువసేన పట్టణ అధ్యక్షుడు సిరపంగ మహేష్, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆడపాటల నడుమ వైభవోపేతంగా బతుకమ్మ సంబురాలు

**-పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి కమల**

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ సతీమణి కమల ఆధ్వర్యంలో రంగురంగుల పూలతో తెలంగాణ సాంప్రదాయ బద్దంగా బతుకమ్మను పేర్చి మున్సిపల్ కేంద్రంలో మహిళలతో కలిసి బతుకమ్మను ఘనంగా ఆడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ, ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మీనరసింహారెడ్డి, జడ్పీటీసీ కోరిపెల్లి శారద సంతోష్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యురాలు దబ్బేటి శైలజ, మున్సిపల్ కౌన్సిలర్ గుర్రం కవిత, కో.ఆప్షన్ సభ్యురాలు ఆనందమ్మ, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షుడు మల్లం అనిత, కట్ట ఇంద్రాజ్యోతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సతీమణి మరియు కమలమ్మ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ వైఫల్యాల వల్ల రోడ్డును పడ్డ నిరుద్యోగులు



తిరుమలాయపాలెం, అక్టోబర్ 14, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న పాలన ప్రజా వ్యతిరేకంగా ఉందని వెంటనే ప్రజా సమస్యల కొరకు పోరాడేది కమ్యూనిస్టు పార్టీలే అని అన్నారు. పాలేరు కాంగ్రెష్ పార్టీ అభ్యర్ది రాయల నాగేశ్వరరావు, సీపీఎం మండల కార్యదర్శి కొమ్మ శ్రీను, కాంగ్రెష్ పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జీ చావా శివరామకృష్ణ, జడ్పీటీసీ బెల్లం శ్రీనుల ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగండగా నిరుద్యోగ సడకన బదుకు సంఘీభావం తెలిపిన మిత్రపక్షాలు ఐక్యతతో మండల కేంద్రంలోని వరంగల్, ఖమ్మం జాతీయ రహదారిపై సుమారు గంటసేపు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... తెలంగాన రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల చేస్తున్న మొండి వైఖరి మరి ఏ రాష్ట్రంలో లేదని ఎంతో కష్టపడి చదివిన విద్యార్థుల పేపర్ లీక్‌జీతో వారి జీవితాల్లో చీకటి వెలుగులు నింపారని వారన్నారు. ఎంతో కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం సంపాధించాలని కోరుకునే టైంలో పేపర్ లీకేజీ నిరుద్యోగుల జీవితాల్లో చీకటి వెలుగులని కేసీఆర్ నింపారని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా జిల్లా నాయకులు కమ్మకోమటి నాగేశ్వరరావు, తుళ్ళూరి నాగేశ్వరరావు, సీఐటీయు మండల కార్యదర్శి వస్సంగు వీరన్న, సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి పప్పుల ఉపేందర్, నర్పుల వెంకటేశ్వర్లు, పత్తి నాగేశ్వరరావు, జూలకంటి సాగర్‌రెడ్డి, దాసరి మహేందర్, పిట్టల పాపారావు, అకిలపక్షాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రేస్ క్రొవ్వొత్తుల ర్యాలీ



నేలకొండపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

నిరుద్యోగుల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాల వల్లనే హైదరాబాద్‌లో ప్రవల్లిక అనే యువతి ఆత్మహత్యకు పాల్పడిందని ఆరోపిస్తూ యువజన కాంగ్రేస్ ఆధ్వర్యంలో కాంగ్రేస్, యువజన కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు శనివారం రాత్రి నేలకొండపల్లి నందు నిరసన క్రొవ్వొత్తుల ర్యాలీ, రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. నిరుద్యోగులను మోసం చేసిన సిఎం కేసిఆర్‌కు గుణపాఠం చెప్పాలని, ఆత్మహత్యకు పాల్పడిన ప్రవల్లిక కుటుంబానికి రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, వచ్చే ఎన్నికలలో కేసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వారు నినాధాలు చేసారు. తొలుత పిఎస్సార్ సెంటర్ వరకు వారు క్రొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం, ఖమ్మం–కోదాడ ప్రధాన రహదారి పై వారు ధర్నా ఆంధోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు నెల్లూరి భద్రయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, చింతనిప్పు సైదులు, అనంత సత్యనారాయణ, భూక్య రవి, కాశబోయిన మల్లయ్య, చెరుకు రంగయ్య, కొండబాల రాంబాబు, రాయపూడి శ్రీను, ఉన్నం వెంకటేశ్వర్లు, షేక్.యాకూబ్, కడియాల నరేష్, లింగం శ్రీను, యువజన కాంగ్రేస్ నాయకులు యడవల్లి నాగరాజు, ధనావత్ సంతోష్, కుమ్మరి వీరబాబు, ఉపేందర్, భూక్య బాలాజీ, ప్రజాపతి దిలీప్, అనంత మనోజ్, తాతా అఖిల్, సాయి, చారి, సోమనబోయిన సాయినవీన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: వర్తక సంఘం భవన్‌లో 19 శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. తన గెలుపుకోసం గడచిన రెండు పర్యాయాలు వర్తక వాణిజ్య వర్గాలకు అండగా నిలిచారని, రానున్న ఎన్నికల్లో సైతం నాపై చూపుతున్న అదే ప్రేమ, ఆదరణకు ధన్యవాదాలు తెలిపారు. వర్తక, వాణిజ్య, వ్యాపారుల సంక్షేమం, వారి ఉన్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేశానని, ఇంకా చేస్తానని అన్నారు. మీకు కావాల్సిన అన్ని పనులు చేస్తున్నామని, వర్తక వ్యాపారాలు సజావుగా సాగాలని ఎప్పుడూ కోరుకునే వాడిని అని, మల్లుకర్ర పట్టుకుని మీ వ్యాపారాలకు కాపలాదారుడిగా ఉన్నానని, ఇలానే ఎప్పుటు ఉంటానని అన్నారు. గడిచిన 10 ఏళ్లుగా నాకు ఏకగ్రీవంగా మద్దతు పలికారు కాబట్టే నేను ఈ స్థితిలో ఉన్నానని, ఇదే ప్రేమ, అభిమానం నాపై చూపించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ఇక్కడ పువ్వాడ అజయ్‌కుమార్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అన్ని శాఖల ప్రతినిధులు ఏకగ్రీవంగా గెలిపిస్తామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, మేయర్ పునుకొల్లు నీరజ, కార్యదర్శి మెంతుల శ్రీశైలం, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాజేశ్వరరావు, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, వేములపల్లి వెంకటేశ్వరరావు, మన్నెం కృష్ణ, నరేష్, తల్లడ రమేష్, కమర్తపు రవీందర్, వేములపల్లి సీతా రాంబాబు, పుల్లగండం సురేష్, శ్రీనివాస్, చొక్కారపు నవీన్, నల్లా రంగారావు పాల్గొన్నారు.



## చేసిన అభివృద్ధి, సంక్షేమంను క్షేత్రస్థాయిలో గడప గడపకూ ప్రజలకు వివరించాలి

**-కార్యకర్తలకు పిలుపునిచ్చిన పువ్వాడ అజయ్‌కుమార్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ హాజరై, మాట్లాడుతూ.. నవంబర్ 5న ఖమ్మం నియోజకవర్గ స్థాయి కేసీఆర్ సభ, 10వ తేదీన బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ నామినేషన్, ప్రచారం చివరి రోజుల్లో కేటీఆర్ రోడ్ షో ఉందన్నారు. శ్రేణులందరూ కధన రంగంలోకి దిగాలని పిలుపునిచ్చారు. మనం చేసిన అభివృద్ధిని, సంక్షేమంను క్షేత్రస్థాయికి గడప గడపకు ప్రజలకు వివరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షులు, బూత్ కన్వీనర్‌లు, కార్పొరేటర్‌లు, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# త్వరిత గతిన ఎఫ్6 అప్లై చేయాలి

**-బిఎల్‌ఓ యాప్ గురించి అవగాహన కల్పించాలి**

**-మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున బాధ్యతాయుతంగా పనిచేయాలి**

**-శాసనసభ సాధారణ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్ఓ) ఆదర్శ్ సురబి**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: శాసనసభ సాధారణ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్ఓ) ఆదర్శ్ సురభి ఐఏఎస్, డీపీఆర్‌సీ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన ఎంసీసీ అండ్ సీవీజీ మీద ఏఈఆర్ఓ ఎస్ అండ్ సెక్టార్ ఆఫీసర్ అండ్ బీఎల్ఓతో మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రతి బీఎల్ఓ డెత్ రోల్ వెరిఫై చేయాలని, డిలీట్ చేసినవి ముందు చెక్ చేసి వొక వేల మీరు తప్పుగా డిలీట్ చేసి ఉంటే వారి దగ్గరనుంచి ఫామ్ సిక్స్ తీసుకొని మళ్ళీ అప్లై చేయాలన్నారు. 50 సంవత్సరాల లోపు చనిపోయిన వాళ్ళ అందరినీ వెరిఫై చేసి వాళ్ళ దగ్గర నుంచి ఎలా చనిపోయారు అనేది ఇన్ఫర్మేషన్ తీసుకోవాలని అన్నారు. డబుల్ ఓట్స్ డిలీట్ అయినవి మళ్ళీ వారింటికి వెళ్లి వెరిఫై చేయాలన్నారు. ఒకవేళ వాళ్లకి రెండుచోట్ల ఓటు డిలీట్ అయితే టైం తక్కువ ఉన్నందున తొందరగా ఎఫ్6 అప్లై చేయాలని అన్నారు. కొత్తగా పెళ్లి అయిన అమ్మాయిలకి ఓటు ఉందా లేదా అనేది ఇంటికి వెళ్లి వెరిఫై చేయాలన్నారు. ఒకవేళ వాళ్లకి ఓటు లేకపోతే ఫామ్ సిక్స్ తీసుకొని ఓటు అప్లై చేయాలని బీఎల్ఓలకి చెప్పారు. యాడ్, డిలీషన్ చేసే ముందు ఒకసారి వెరిఫై చేయాలని అన్నారు. బిఎల్ఓస్ వెరిఫై చేసిన తర్వాత దానిని సూపర్వైజర్ ఆఫీసర్ మళ్లీ వెరిఫై చేసి కన్ఫర్మ్ చేయాలని అన్నారు. డబుల్ ఓట్స్ డిలీట్ ఓటరును ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌లో నేమ్‌తో చెక్ చేసి కన్ఫర్మ్ చేయాలని బిఎల్ఎస్‌కి, సూపర్వైజర్ ఆఫీసర్స్‌కి చెప్పారు. బిఎల్ఓ బూత్ లెవెల్ అవేర్నెస్ గ్రూప్ క్రియేట్ బూతు లెవెల్లో యాక్టివ్‌గా ఉన్నటువంటి పిల్లలని ఆ గ్రూప్‌లో యాడ్ చేసి వారిని సి విజిల్ యాప్ గురించి, ఏదైనా కంప్లైట్ ఉన్నా కూడా ఆ గ్రూప్‌లో పంపేలా చూడాలి అన్నారు. ప్రతి బిఎల్ఓ వాళ్ళ పరిధిలోని ఒక 50 మందికి బిఎల్ఓ యాప్ గురించి అవవగాహన కల్పించి వారి మొబైల్‌లో డౌన్లోడ్ చేపించాలని చెప్పారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున అందరూ బాధ్యతాయుతంగా ఎవరి డ్యూటీ వాళ్ళు చెయ్యాలని అన్నారు. బీఎల్ఓ ఎవరు అయిన ఏదైనా కంప్లైంట్స్ చేయాలంటే భయమేసి, మాకు చెప్పటానికి భయమేసిన సివిజన్ యాప్‌లో అప్లోడ్ చేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ సత్య నారాయణ రెడ్డి, డిసిపి వికాస్, ఎమ్మార్వో సిహెచ్.స్వామి, డిప్యూటీ తహసిల్దార్ సిపెచ్.సురేష్, ఎలక్షన్ డీటీ సంపత్, ఆల్ఏఆర్ఓస్ అండ్ సెక్టార్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు : మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయలకు, ఆ దపదుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో సంతోషంగా జరుపుకోవాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆకాంక్షించారు. పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు.



ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మావోయిస్టు కొరియర్, సానుభూతిపరుల అరెస్టు

**-భారీగా ప్రేలుడు పదార్ధాలు స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన ఏఎస్పీ పారితోష్ పంకజ్**




భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో టౌన్ ఎస్సై పీ.వీ.ఎన్.రావు తన సిబ్బందితో తనిఖీలు చేస్తుండగా 7వ నెంబర్ ఫ్లాట్‌ఫాం వద్ద ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించగా వారి వద్ద ఉన్న సంచులను తనిఖీ చేశారు. సంచులలో ప్రేలుడు సామాగ్రిని గుర్తించి వారిని అదుపులోకి తీసుకుని ఏఎస్పీ కార్యాలయానికి తరలించారు. విచారణ అనంతరం ఏఎస్పీ పారితోష్ పంకజ్ మాట్లాడుతూ.. పట్టుపడిన ముగ్గురు వ్యక్తులు నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీకు సానుభూతి పరులు, కొరియర్‌లు అని, 1.చర్ల మండలం కొత్తూరుకు చెందిన గుంజి విజయ్, 2.హన్మకొండ జిల్లా భీందేవరపల్లి మండలంకు చెందిన బొంత నవీన్, 3.మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం బడితండకు చెందిన భూక్యా నవీన్‌లుగా గుర్తించడం జరిగిందని వెల్లడించారు. వీరిలో గుంజి విజయ్ గత 5 సంవత్సరాలుగా నిషేధిత మావోయిస్టు పార్టీ కొరియర్‌గా పనిచేస్తూ వారికి కావాల్సిన ప్రేలుడు పదార్ధాలు సరఫరా చేస్తున్నాడని, బొంత నవీన్ ప్రేలుడు పదార్ధాల షాప్ యజమాని అని, ఇతను మహబూబాబాద్ జిల్లా శేనిగాపురంలో తిరుమల ఏజెన్సీ పేరుతో షాపు నడుపుతూ గతంలో ప్రేలుడు పదార్ధాలను గుంజి విజయ్‌కు భూక్యా నవీన్ మధ్యవర్తిత్వం ద్వారా అమ్మాడని పేర్కొన్నారు. అట్టి వాటిని గుంజి విజయ్ నిషేధిత మావోయిస్టులకు అందజేశాడని, మళ్ళీ నిషేధిత మావోయిస్టుల ఆదేశాల ప్రకారం గుంజి విజయ్, బొంత నవీన్, భూక్యా నవీన్‌లు ప్రేలుడు పదార్ధాలు, నిషేధిత (సీపీఐ) మావోయిస్టు పత్రిక ప్రకటనల ప్రతులతో మావోయిస్టులను కలిసి వారికి ప్రేలుడు పదార్ధాలు అప్పగించి మావోయిస్టులతో ప్రేలుడు పదార్ధాలు సరఫరా చేయడానికి ఒప్పందం కుదుర్చుకోవడానికి ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతానికి చర్ల మీదుగా వెళ్ళడానికి భద్రాచలం బస్టాండ్‌లో బస్ కోసం వేచి ఉండగా ముగ్గురిని పట్టుకోవడం జరిగిందని తెలియజేశారు. ప్రేలుడు పదార్ధాలతో పట్టుబడిన ముగ్గురిపై భద్రాచలం టౌన్ పోలీసు స్టేషన్ నందు పేలుడు పదార్ధాల చట్టం, ఉపా చట్టం, ఐపీసీ ప్రకారం పలు సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. వీరిని జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం భద్రాచలం కోర్టునకు తరలించడం జరుగుతుందని, నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీ విప్లవ పోరాటం పేరుతో అమాయక గిరిజనులను మావోయిస్టులు వేధిస్తున్నారని, తెలంగాణలో మావోయిస్టులు తమ ప్రాబల్యాన్ని కోల్పోయారని నిరాశలో ఉన్నారని, మావోయిస్టుల సమావేశాల్లో పాల్గొనేందుకు అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, అయితే మావోయిస్టులు దుర్బుద్ధి గురించి అమాయక గిరిజనులు తెలుసుకుని సమావేశాలకు హాజరుకావడానికి నిరాకరిస్తున్నారని, మావోయిస్టుల వేధింపులకు నిరసనగా అమాయక గిరిజనులు ఉద్యమిస్తున్నారని, ఎందుకంటే ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల వల్ల వారికి మేలు జరుగుతుందని అన్నారు.

తెలంగాణ – ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతంలో తమ ఉనికిని చాటుకోవాలనే ఉద్దేశ్యంతో ఛత్తీస్‌ఘడ్ ప్రాంతంలోని ఆదివాసీలను మిలీషియా సభ్యులుగా, కమిటీ సభ్యులుగా నియమిస్తూ వారి చేత చట్ట వ్యతిరేక పనులను చేయిస్తున్నారని, నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీ నాయకులు దళసభ్యులు ఆదేశాలు పాటిస్తూ తెలంగాణ ప్రాంతంలో విధ్వంసకర చర్యలకు పాల్పడినట్లయితే ఎటువంటి దాడులకు పాల్పడకుండా పోలీసులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తెలంగాణ – ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతంలో ప్రజలు ఎవ్వరూ కూడా భయభ్రాంతులకు, బెదిరింపులకు గురై మావోయిస్టు పార్టీ నిర్వహిస్తున్న బలవంతపు మీటింగ్‌లకు వెళ్లరాదని, పోలీసులు మీకు ఎల్లప్పుడు మీ రక్షణ నిమిత్తం అందుబాటులో ఉంటారని తెలియజేశారు.